
CELEBRATING 11TH YEAR ANNIVERSARY
ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 సంచిక : 42 పేజీలు :12 +12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం ఆదివారం 19 అక్టోబర్ 2025 వెల : 5/-రూ ॥
VOLUME :12 ISSUE :42 PAGES :12 +12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SUN 19 OCTOBER 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




## ఏఐ రెండంచుల కత్తి... మనిషి కంట్రోల్ దాటితే పెను ప్రమాదం

### ఎంఐటీ నిపుణుడి హెచ్చరిక

- ఏఐని మంచి, చెడు రెండింటికీ వాడొచ్చన్న ఎంఐటీ నిపుణుడు నీల్ థాంప్సన్
- ఏఐ ఎప్పుడూ 100 శాతం కచ్చితమైనది కాదని వ్యాఖ్య
- యుద్ధాల్లో ఏఐ వాడకంపై నియంత్రణ లేకపోతే పెను ముప్పు తప్పదని హెచ్చరిక




వివరాలు 2లో..

## ప్రజల కోసమే రూ. 8 వేల కోట్ల నష్టం భరిస్తున్నాం

- రెండేళ్లలో ప్రతి ఇంటికీ కుళాయి నీరు అందిస్తామన్న నారాయణ
- సూపర్ జీఎస్టీ వల్ల రాష్ట్రానికి రూ. 8 వేల కోట్ల నష్టం వస్తోందన్న వెల్లడి
- గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో అభివృద్ధి ఆగిపోయిందని విమర్శ



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో రాబోయే రెండేళ్లలో ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా సురక్షితమైన తాగునీటిని అందిస్తామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ కీలక ప్రకటన చేశారు. పట్టణ ప్రాంతాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీలు, రహదారుల నిర్మాణానికి తమ కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. న్యూ ఆర్టీసీ కాలనీలో స్థానిక ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావుతో కలిసి మంత్రి నారాయణ 'స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలతో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించిన అనంతరం ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ పథకాలకు రాష్ట్ర వాటాను చెల్లించకపోవడం వల్లే అనేక అభివృద్ధి పనులు మధ్యలోనే నిలిచిపోయాయని

వివరాలు 2లో..




## ఈ ఏడాది కూడా ప్రయాణంలోనే దీపావళిని జరుపుకోవాల్సి వస్తోంది

- ఏడు రోజుల పర్యటన నిమిత్తం ఆస్ట్రేలియా బయల్దేరిన నారా లోకేశ్
- ఏపీ యువతకు అవకాశాలు కల్పించడమే ప్రధాన అజెండా
- యూనివర్సిటీల అధిపతులు, ప్రముఖ కంపెనీల సీఈఓలతో సమావేశం
- సీఫుడ్ ఎగుమతిదారుల సమస్యలపై ప్రత్యేకంగా చర్చలు
- ఆస్ట్రేలియాలోని తెలుగు కమ్యూనిటీతో భేటీ కానున్న లోకేశ్
- పెట్టుబడులే రాష్ట్రానికి ఇచ్చే దీపావళి కానుక అని వ్యాఖ్య

వివరాలు 2లో..

## మంత్రులు స్పందిస్తున్నారు కదా అని నేతలు మౌనంగా ఉంటే ఎలా?

- జగన్ కుట్రలను తిప్పికొట్టాలని పార్టీ నేతలకు సీఎం చంద్రబాబు పిలుపు
- ప్రభుత్వంపై జరుగుతున్న విష ప్రచారాన్ని అడ్డుకోవాలని సూచన
- మంత్రులతో పాటు పార్టీ నేతలు కూడా స్పందించాలని స్పష్టం
- జోగి రమేశ్ పై చట్టం తనపని తాను చేసుకుపోతుందన్న సీఎం
- విశాఖకు గూగుల్ రావడంపై చంద్రబాబుకు నేతల అభినందనలు



పెన్ పవర్ డెస్క్:కూటమి ప్రభుత్వంపై జగన్ చేస్తున్న విష ప్రచారాన్ని పార్టీ శ్రేణులన్నీ కలిసికట్టుగా తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పిలుపునిచ్చారు. మంత్రులు స్పందిస్తున్నారు కదా అని పార్టీ నేతలు మిన్నకుండిపోతే సరిపోదని, ప్రతీ ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. శనివారం అమరావతిలోని ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ ముఖ్య నేతలతో ఆయన సమావేశమై పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు.
ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై జగన్ చేస్తున్న అసత్య ఆరోపణలను ఎప్పటికప్పుడు ఖండించాలని చంద్రబాబు సూచించారు. "ప్రభుత్వంపై జరుగుతున్న కుట్రలను ఎదుర్కోవడంలో మంత్రులతో పాటు పార్టీ నేతలు కూడా సమాంతరంగా పనిచేయాలి. జగన్ చేస్తున్న అబద్ధాలను మీడియా ముఖంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది" అని ఆయన నేతలకు ఉద్బోధించారు. ఇదే సమావేశంలో మాజీ మంత్రి జోగి రమేశ్ పై నమోదైన మద్యం కుంభకోణం కేసు ప్రస్తావనకు వచ్చింది. ఆయనను ఇంకా ఎందుకు అరెస్ట్ చేయలేదని కొందరు

వివరాలు 2లో..

## పాక్-ఆఫ్ఘన్ వివాదాన్ని పరిష్కరించడం నాకో లెక్క కాదు.. ఎంతో చేసినా నోబెల్ రాలేదు



- పాకిస్థాన్-ఆఫ్ఘనిస్థాన్ వివాదాన్ని సులువుగా పరిష్కరిస్తానన్న ట్రంప్
- ఇప్పటికే ఎనిమిది యుద్ధాలు ఆపేశానని వెల్లడి
- భారత్-పాక్ మధ్య శాంతి నెలకొల్పింది కూడా తానేనని పునరుద్ఘాటన

పెన్ పవర్ డెస్క్:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఇప్పటికే ఎనిమిది యుద్ధాలను పరిష్కరిం చానని, ఇప్పుడు పాకిస్థాన్-ఆఫ్ఘనిస్థాన్ మధ్య నెలకొన్న వివాదాన్ని పరిష్కరించడమే తన తదుపరి లక్ష్యమని ఆయన ప్రకటించారు.

వివరాలు 2లో..

## పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ రేంజ్‌లోనే ఉంది

- లక్నోలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను సందర్శించిన కేంద్రమంత్రి
- ఆపరేషన్ సిందూర్ ట్రైలర్ మాత్రమేనన్న రాజ్‌నాథ్ సింగ్
- భారత్ క్షిపణి సామర్థ్యాల నుంచి పాక్ తప్పించుకోలేదని వ్యాఖ్య




పెన్ పవర్ డెస్క్:పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ క్షిపణి పరిధిలోనే ఉందని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ అనేది కేవలం ట్రైలర్ మాత్రమేనని ఆయన హెచ్చరించారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను

వివరాలు 2లో..



## దీపావళి వేడుకలు జరుపుకోవద్దు...

### పార్టీ నేతలకు హీరో విజయ్ ఆదేశం

- ఈ ఏడాది దీపావళి వేడుకలకు దూరంగా ఉండాలని టీవీకే నిర్ణయం
- కరూర్ తొక్కిసలాట మృతులకు నివాళిగా ఈ పిలుపు
- పార్టీ శ్రేణులు ఎవరూ సంబరాలు జరుపుకోవద్దని కోరిన విజయ్
- గత నెలలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది దుర్మరణం
- ప్రస్తుతం ఈ ఘటనపై సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ విచారణ
- మృతుల కుటుంబాలకు విజయ్ రూ. 20 లక్షల పరిహారం ప్రకటన

పెన్ పవర్ డెస్క్:నటుడు, రాజకీయ నాయకుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ ఒక కీలక నిర్ణయం తీసుకుంది. గత నెలలో కరూర్ బహిరంగ సభలో జరిగిన తొక్కిసలాటలో మరణించిన వారి జ్ఞాపకార్థం ఈ ఏడాది దీపావళి వేడుకలకు దూరంగా ఉండాలని తమ పార్టీ శ్రేణులకు, మద్దతుదారులకు పిలుపునిచ్చింది. ఈ మేరకు శనివారం పార్టీ అధికారికంగా ఒక ప్రకటన విడుదల చేసింది.

వివరాలు 2లో..

## ఈసారి ధాన్యం కొనుగోలు పండుగలా జరగాలి

- రైతులకు ఎలాంటి కష్టం రాకూడదన్న మంత్రి నాదెండ్ల
- ధాన్యం సేకరణపై ప్రభుత్వ పక్కా ప్రణాళిక
- గోనె సంచులు, రవాణా, లేబర్ సమస్యలు రాకుండా ముందస్తు ఏర్పాట్లు
- దళారులను అరికట్టేందుకు పోలీసులతో కలిసి ప్రత్యేక కార్యాచరణ
- పీడీఎస్ బియ్యం రీసైక్లింగ్‌కు పాల్పడితే మిల్లర్లపై కఠిన చర్యలు
- రైతులకు నచ్చిన మిల్లుకు ధాన్యం అమ్ముకునే పూర్తి స్వేచ్ఛ కల్పన

వివరాలు 2లో..



## దళారీలను నమ్మి మోసపోవద్దు: టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు



- వీఐపీ దర్శనాల పేరుతో భక్తులను మోసం చేస్తున్న దళారులు
- టీటీడీ, మంత్రుల కార్యాలయాల అధికారులమని నమ్మబలుకుతున్న కేటుగాళ్లు
- దళారుల మాటలు నమ్మవద్దని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు విజ్ఞప్తి
- దర్శనం, వసతి కోసం అధికారిక వెబ్‌సైట్‌నే ఆశ్రయించాలని సూచన
- మోసగాళ్లపై ప్రత్యేక డ్రైవ్.. కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- దళారులు కనిపిస్తే విజిలెన్స్‌కు ఫిర్యాదు చేయాలని భక్తులకు పిలుపు

వివరాలు 2లో..

## గ్లోబల్ మార్కెట్‌కు భారత్ సవాల్.. స్వదేశీ చిప్‌ను ప్రదర్శించిన అశ్విని వైష్ణవ్

- ఢిల్లీలో ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్‌లో మాట్లాడిన కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్
- స్వదేశీయంగా తయారైన సెమీకండక్టర్ వేఫర్‌ను సభలో ప్రదర్శన
- భారతదేశ డేటా దేశ సరిహద్దుల లోపలే ఉండాలని స్పష్టీకరణ
- అత్యంత సంక్లిష్టమైన 2 నానోమీటర్ల చిప్‌లను డిజైన్ చేస్తున్న భారత్
- ప్రపంచ చిప్ డిజైనర్లలో 20 శాతం మంది మన దేశంలోనే ఉన్నారని వెల్లడి

వివరాలు 2లో..



## బీజేపీ ఏ ఒక్క మతానికో పరిమితం కాదు



- బీజేపీకి ఒక మతాన్ని ఆపాదించడం సరికాదన్న మాధవ్
- సర్వధర్మ సమభావన, హైందవ ధర్మం నిత్యనూతనం అనేది తమ నినాదం అని వెల్లడి
- సమాజంలో వివక్షకు గురైన వర్గాల గౌరవాన్ని పెంచుతామన్న మాధవ్

పెన్ పవర్ డెస్క్:బీజేపీని కేవలం ఒక మతానికి చెందిన పార్టీగా చూడటం సరి కాదని ఆ పార్టీ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ స్పష్టం చేశారు. తిరుపతిలో ఆయన మీడియా

వివరాలు 2లో..

## ప్రశాంత్ కిశోర్ పార్టీ గురించి ఎన్నికల తర్వాత మాట్లాడుకుందాం

- ఎన్డీయే కూటమి మరోసారి అధికారంలోకి వస్తుందని ధీమా
- ప్రతిపక్షాలకు ఓటమి భయం పట్టుకుందన్న అమిత్ షా
- కూటమికి ఎవరు నాయకత్వం వహిస్తారో, ఎవరు ఎక్కడి నుంచి పోటీ చేస్తారో తెలియదని ఎద్దేవా



పెన్ పవర్ డెస్క్: ప్రశాంత్ కిశోర్ స్థాపించిన జన్ సురాజ్ పార్టీ గురించి ఎన్నికల ఫలితాల అనంతరం మాట్లాడు కుందామని కేంద్ర మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

### ఫ్యూచర్ లీడర్ లోకేష్ నా...

చంద్రబాబు తర్వాత ఎవరు.. ఈ ప్రశ్నకు టీడీపీలో అయితే ఆన్సర్ వెంటనే వస్తుంది నారా లోకేష్ అని..! మరి కూటమి ప్రభుత్వంలో ఎవరు..? అని చెప్పడం కొంచెం కష్టం.. అయితే ఆ కష్టాన్ని ప్రధాని మోదీ ఈజీ చేస్తున్నారా.. ? నారా లోకేష్ను ఫ్యూచర్ లీడర్గా రెడీ చేస్తున్నారా..?ఏపీలో ఎన్నికలు అయిన కొత్త 'సనెస్'ను తీసుకురావచ్చు, కానీ 'సన్ సెట్' కూడా జరుగుతుంది" అని మోదీ చంద్రబాబు, లోకేష్లను ఉద్దేశించి విమర్శించారు. ఇక్కడ సన్సెట్ అంటే నారా లోకేష్ రాజకీయ భవిష్యత్తు ఆ ఎన్నికలతో ముగిసిపోతుందన్నది మోదీ మాటల అంతరార్థం .. అదే నరేంద్రమోదీ .. అదే కర్నూలులో ఇప్పుడు ప్రధానిగా అధికారిక హోదాలో నారా లోకేష్ కు ఎనలేని ప్రాధాన్యత ఇచ్చారు. అవసరానికి మించి ఎలివేషన్ ఇస్తున్నారు. చిన్నబాబును ప్రత్యేక సమావేశాల.. ఆయన్ను ప్రత్యేకంగా పొగడటం.. ట్వీట్లలో ప్రత్యేక ప్రస్తావనలు..వీటన్నింటి ద్వారా ప్రధాని మోదీ నారా లోకేష్ ఫ్యూచర్ లీడర్ అన్న సంకేతాలు ఇస్తున్నారా..?ప్రస్తుతానికి ఇది అప్రస్తుతమే కానీ%ా% ఓ చర్చ అయితే పార్టీలో నడుస్తుంటుంది కదా.. టీడీపీలో అయితే దీనిపై పెద్దగా ఆలోచించాల్సింది ఉండదు.. చంద్రబాబు తర్వాత లోకేషే..! అయితే పార్టీలో పొజిషన్ కాకుండా.. ప్రభుత్వంలో పొజిషన్ గురించి మాట్లాడుకున్నప్పుడు దీనికి ఆన్సర్ చెప్పడం అంత సులభం కాదు. పైగా చంద్రబాబు యాక్టివ్ గా ఉండగా కూడా ఆయన నాయకత్వం ఉండే అవకాశం ఉంటుంది. ఏపీలో బీజేపీ మైనర్ పార్టీ కాబట్టి.. ఈ కూటమిలో కీలకంగా ఉన్న జనసేన, బాగా పాపులారిటీ ఉన్న జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా లోకేష్ కు పోటీదారు అవుతారు. అయితే ఆ డిస్కషన్ రాకుండా చేసేందుకు రెండు పార్టీల నేతలు ఆ చర్చను రానివ్వరు. పైగా పవన్ కల్యాణ్ చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వంలో ఇంకో 15 ఏళ్లు ఉండాలని పలు సందర్భాల్లో చెప్పారు. లోకేష్ కూడా తన రాజకీయ భవిష్యత్తుపై చర్చ రాకుండా జాగ్రత్త పడతారు. కూటమి ప్రభుత్వ ప్రమాణ స్వీకారం జరిగిన విషయాన్ని గుర్తుచేసుకుంటే.. అప్పట్లో పవన్ కల్యాణ్కు ప్రధాని మోదీ ఇచ్చిన ప్రాధాన్యత తెలుస్తుంది. ప్రమాణ స్వీకార వేదికపై పవన్ను ప్రత్యేకంగా పక్కకు పిలవడం%ా% మోదీ ఆ తర్వాత అమరావతి 2.0 కార్యక్రమంలోనూ పవన్ కు ప్రాధాన్యత ఇవ్వడం%ా% మరో సందర్భంలో ఆయన్ను పెంపొందించి ఆశీర్వదించారు. ఇప్పటికి పవన్ కల్యాణ్ పట్ల ఆ ప్రత్యేకతను అభిమానం ఉంది. అయితే ఈ మధ్య కాలంలో లోకేష్ ఢిల్లీ స్థాయిలో రైజ్ అయ్యారు.కూటమిలో కీలకంగా ఉన్నప్పటికీ జాతీయ స్థాయిలో మాత్రం లోకేష్ లో ప్రొఫైల్ మెయింటెయిన్ చేసేవారు. అయితే విశాఖలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం తర్వాత లోకేష్ రేంజ్ పెరిగింది. గిన్నీస్ రికార్డ్ స్థాయిలో దాని నిర్వహణ విషయంలో లోకేష్ చూపిన చొరవను ప్రధాని గుర్తించారు. వేదిక మీదనే ప్రత్యేక స్థానాన్నిచ్చారు. ఆ తర్వాత వచ్చి తనను కలవాలంటూ పిలిచారు. ప్రధాని ఆహ్వానం మేరకు లోకేష్ కుటుంబంతో సహా వెళ్లి మోదీని కలిశారు. ఆయనతో కలిసి దాదాపు గంటన్నర సేపు డిన్నర్ మీటింగ్ చేశారు. అప్పటి నుంచే మోదీతో లోకేష్ అటాచ్మెంట్ పెరిగింది. ఆ తర్వాత లోకేష్ ఢిల్లీ వెళ్లడం కూడా పెరిగింది. చాలామంది కేంద్రమంత్రులను తరుచూ కలుస్తున్నారు. గూగుల్ ను విశాఖకు రప్పించడంతో ఆయన ఖ్యాతి అమాంతం పెరిగిపోయింది. ప్రధాని సహకారం లేకుండా ఇది జరిగే అవకాశం లేదు. గూగుల్ సక్సెస్ గురించి ఆయన కేంద్ర కేబినెట్ లో మాట్లాడారు. నిన్న కర్నూల్ పర్యటన తర్వాత.. ట్వీట్ చేసిన ప్రధానమంత్రి%ా% ప్రత్యేకంగా లోకేష్ను మెన్షన్ చేశారు. దీనిని బట్టి ఆ ట్వీట్కు ఉన్న ప్రాధాన్యత తెలుసుకోవచ్చు. ప్రత్యేకంగా చెప్పడానికి లోకేష్ ఏమీ ముఖ్యమంత్రి కాదు కదా%ా% లోకేష్కు ఆ స్థాయి ఎలివేషన్ ఇవ్వడానికి ప్రధాని ప్రధాన కారణం ఏంటి.ఈ ఎన్నికల్లో అప్రతిహత విజయంతో కూటమి ఏపీలో తిరుగులేని స్థానంలో ఉంది కానీ.. 2019కి ముందు పరిస్థితి వేరు. ప్రధాని హోదాలో నరేంద్ర మోదీతో సహా.. బీజేపీ మొత్తం లోకేష్ను కూడా టార్గెట్ చేసింది. అంటే 2019కి ముందు నారా లోకేష్ పై ప్రధాని మోదీకి తీవ్రమైన వ్యతిరేక భావం ఉండేది. వారసత్వంగా వచ్చి ప్రజలపై పెత్తనం చేయాలనుకుంటున్నారని భావనకు వచ్చారు. సమర్థత ఉన్న వారసులను ప్రోత్సాహించడానికి మోదీ వెనుకాడరు. కానీ ప్రజలపై బలవంతంగా రుద్దితే వ్యతిరేకిస్తున్నారు. లోకేష్ విషయంలో అప్పట్లో ఆయన అదే ఫీల్ అయ్యారని ప్రచారసభల్లోని మాటలను బట్టి అర్థమైపోతుంది ఆ తర్వాత ఐదేళ్ల పరిస్థితులు మారాయి. 2024లో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అయితే ఈ కూటమి కట్టడంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రత్యేక చొరవ చూపారని.. బీజేపీని టీడీపీని కలపడానికి తన వంత కృషి చేశారని జనసేన నేతలు .. పవన్ కల్యాణ్ కూడా చెబుతుంటారు. దానికి తగ్గట్లుగా ప్రధాని ఆయనకు ప్రాధాన్యం కూడా ఇచ్చారు. "రాష్ట్రవ్యాప్తంగా 'సూపర్ జీఎస్టీ , సూపర్ సేవింగ్స్' ప్రచారాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, ముఖ్యంగా మంత్రి నారా లోకేష్ గారికి అభినందనలు తెలియజేస్తున్నాను. సృజనాత్మక పోటీల ద్వారా, యువతలో జీఎస్టీ పట్ల అవగాహన పెంచగలిగారు.." అని అభినందించారు. ప్రత్యేకంగా ట్వీట్ కూడా చేశారు. ఇటీవలి కాలంలో ప్రధాని మోదీ .. నారా లోకేష్ పై ప్రత్యేకమైన అభిమానం చూపిస్తున్నారు. వ్యక్తిగత అంశాలపైనా సలహాలు ఇస్తున్నారు. కర్నూలులో హెలికాప్టర్ వద్ద ఆహ్వానం పలికినప్పుడు బాగా బరువు తగ్గావు అని లోకేష్ను అభినందించారు. లోకేష్ పై ప్రధాని మోదీ.. కూటమిలో పార్టీ నేత అయినందునే అభిమానం చూపిస్తున్నారని అనుకోలేము. వారసుడు అనే వ్యతిరేకతను మోదీ తుడిచేసుకున్నారని ఆయన సామర్థ్యాన్ని గుర్తించారని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. చంద్రబాబు తర్వాత లోకేష్ నాయకత్వాన్ని అన్ని రకలుగా మోదీ గుర్తిస్తున్నారా అన్న వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. జరుగుతన్న సంఘటనలు దానిని బలపరుస్తున్నాయి కూడా..,!ఇక్కడ ఇంకో విషయం జాగ్రత్తగా చూడాలి. పొత్తులతో పార్టీలను నడుపుతున్నప్పుడు.. మిత్రుల మనోభావాలను పట్టించుకోవాలి. పవన్ కల్యాణ్ నిర్ద్వందంగా చంద్రబాబు నాయకత్వాన్ని సమర్థిస్తున్నారు. ఇంకో 15 ఏళ్లైనా ఆయన నేతృత్వంలో పనిచేయడానికి సిద్ధమే అన్నట్లు మాట్లాడుతున్నారు. పవన్ కల్యాణ్ అలా అంటున్నారుని కానీ.. ఆయన పార్టీ క్యాడర్ మాత్రం ఆయన్ను ఎప్పుడు సీఎంగా చూద్దామా అన్న ఆతృతలో ఉంది. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు వారికి నచ్చడం లేదు కూడా .. ఇక్కడ ఇంకో విషయం జాగ్రత్తగా చూస్తే.. పవన్ చంద్రబాబు నాయకత్వాన్ని అన్నారు కానీ.. టీడీపీ నాయకత్వం అనలేదు. అంటే టీడీపీలో ఎవరైనా అని చెప్పలేదు. అదే సమయంలో లోకేష్పైన వ్యతిరేకత కూడా వ్యక్తం చేయలేదు. ఆయనతో చాలా సోదర, సుహృద్భావ రిలేషన్ను కొనసాగిస్తున్నారు. అంతేకాదు.. మరికొన్ని మంత్రిత్వ శాఖలను లోకేష్ నిర్వహించగలరు అని చెప్పడం ద్వారా ఆయన కూడా లోకేష్కు ఎలివేషన్ ఇస్తున్నట్లే అనుకోవచ్చు. ప్రస్తుతానికి అమరావతి, పోలవరం, విశాఖ ఆర్థిక రాజధాని, రాయలసీమ ఇండస్ట్రియల్ కేపిటల్ అనే స్పష్టమైన ఫోకస్తో కూటమి నడుస్తోంది. చంద్రబాబు నాయకత్వం విషయంలో కూటమిలో వాళ్లకు ఇసుమంతైనా వ్యతిరేకత లేదు. కాకపోతే.. ఈ మధ్య జరిగిన కొన్ని సంఘటనలు.. ప్రధాని స్థాయి వాళ్ల స్పందనలు లోకేష్ ప్రాధాన్యతను పెంచాయి. అందుకే ఆయన ఫ్యూచర్ లీడర్ అనే చర్చకు దారితీశాయి.

## గ్లోబల్ మార్కెట్కు భారత్ సవాల్..
## స్వదేశీ చిప్ను ప్రదర్శించిన అశ్విని వైష్ణవ్

భారతదేశపు సాంకేతిక సత్తాను ప్రపంచానికి చాటిచెబుతూ కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక ప్రకటన చేశారు. అత్యంత సంక్లిష్టమైన 2 నానోమీటర్ల సెమీకండక్టర్ చిప్లను మన దేశంలోనే డిజైన్ చేస్తున్నామని, ఈ రంగంలో ప్రపంచ మార్కెట్ను శాసించే సత్తా భారత్కు ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈరోజు ఢిల్లీలో జరిగిన 'ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్'లో ప్రసంగించిన ఆయన, స్వదేశీయంగా అభివృద్ధి చేసిన ఒక సెమీకండక్టర్ వేఫర్ను చేతిలోకి తీసుకుని ప్రదర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రపంచంలోని మొత్తం గ్లోబల్ చిప్ డిజైన్ ఇంజనీర్లలో ఇప్పటికే 20 శాతం మంది మన దేశంలోనే ఉన్నారు. ఇది మనకు ఒక ప్రత్యేకమైన బలాన్ని ఇచ్చింది. గతంలో 5 లేదా 7 నానోమీటర్ల చిప్లను డిజైన్ చేసేవాళ్ళం. కానీ ఇప్పుడు అత్యంత చిన్నవి, సంక్లిష్టమైనవి అయిన 2 నానోమీటర్ల చిప్లను ఇక్కడే డిజైన్ చేస్తున్నాం" అని వివరించారు.చిప్ తయారీ అనేది ఎంత క్లిష్టమైన ప్రక్రియో ఆయన సులభంగా పోల్చి చెప్పారు. "ఒక చిన్న వేఫర్పై ఒక పూర్తి నగరాన్ని నిర్మించడం లాంటిది ఈ ప్రక్రియ. దానికి దాని సొంత ప్లంబింగ్, హీటింగ్, ఎలక్ట్రికల్ నెట్వర్క్, సర్క్యూట్లు అన్నీ ఉంటాయి. చిప్లోని సర్క్యూట్లు మానవ వెంట్రుక కంటే 10,000 రెట్లు చిన్నవిగా ఉంటాయి" అని తెలిపారు. చిప్ తయారీ పరిశ్రమలో ఐదు నిమిషాలు విద్యుత్ సరఫరా నిలిచిపోతే 200 మిలియన్ డాలర్ల నష్టం వాటిల్లుతుందని ఒకరు తనతో చెప్పిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.అదేవిధంగా, డేటా సార్వభౌమాధికారం ప్రాముఖ్యతను వైష్ణవ్ నొక్కిచెప్పారు. "డేటాయే కొత్త ఆయిల్. డేటా సెంటర్లు కొత్త రిఫైనరీలు. నేటి ఆర్థిక వ్యవస్థలో రూపుదిద్దుకుంటున్న ఈ కొత్త ఆర్థికశక్తిపై మనకే నియంత్రణ ఉండాలి. మన దేశంలోని ప్రతిభావంతులకు ఇక్కడే అవకాశాలు లభించేలా చూడాలి" అని ఆయన స్పష్టం చేశారు. భారతదేశానికి సంబంధించిన డేటా భౌగోళికంగా దేశ సరిహద్దుల్లోపలే ఉండాలని ఆయన గట్టిగా చెప్పారు. డిజిటల్ క్రెడిట్, వేగవంతమైన మొబైల్ డేటా, లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎమ్) వంటివి భారతదేశ డిజిటల్ వృద్ధి ప్రస్థానంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అశ్విని వైష్ణవ్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

## దీపావళి వేడుకలు జరుపుకోవద్దు...

మొదటి పేజి తరువాయి

కరూర్లో జరిగిన దురదృష్టకర సంఘటనలో మనం ఎంతోమందిని కోల్పోయామని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ఈసారి దీపావళి సంబరాలను ఎవరూ జరుపుకోవద్దని పార్టీ అధ్యక్షుడు విజయ్ విజ్ఞప్తి చేసినట్లు సోషల్ మీడియా ప్లాట్ఫామ్ 'ఎక్స్'లో టీవీకే పేర్కొంది. మృతుల జ్ఞాపకార్థం నివాళులు అర్పించాలని కోరింది. దీపావళి వేళ వేడుకలకు బదులుగా మౌనంగా సంతాపం పాటిం చాలని సూచించింది.గత నెలలో కరూర్లో విజయ్ ప్రసంగించిన సభకు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆ సమయంలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది ప్రాణాలు కోల్పోగా, 60 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై మొదట మద్రాస్ హైకోర్టులో, ఆ తర్వాత సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. జనసమీకరణ, భద్రతా ఏర్పాట్లలో తీవ్ర లోపాలు ఉన్నాయని గుర్తించిన సర్వోన్నత న్యాయస్థానం, పారదర్శక విచారణ కోసం కేసును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ)కి అప్పగించింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి అజయ్ రస్తోగి నేతృత్వంలోని త్రిసభ్య కమిటీ పర్యవేక్షణలో ప్రస్తుతం సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది.ఈ దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ రూ. 10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించగా, నటుడు విజయ్ తన పార్టీ తరఫున రూ. 20 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించారు. గాయపడిన వారికి ప్రభుత్వం రూ. 1 లక్ష, విజయ్ రూ. 2 లక్షలు అందజేశారు. కరూర్ విషాదం నుంచి ఇంకా కోలుకోకముందే దీపావళి రావడంతో, పండుగ వేడుకలను రద్దు చేసుకుని మృతులకు నివాళి అర్పించాలని టీవీకే ఈ నిర్ణయం తీసుకుంది.

## బీజేపీ ఏ ఒక్క మతానికో పరిమితం కాదు

- మొదటి పేజి తరువాయి

సమా వేశంలో మాట్లాడుతూ.. బీజేపీపై కొందరు చేస్తున్న ప్రచారాన్ని ఖండించారు. "సర్వధర్మ సమభావన, హైందవ ధర్మం నిత్యనూతనం అనేవే మా నినాదాలు" అని ఆయన తేల్చిచెప్పారు.సమాజంలో కొన్ని వర్గాలు వివక్షకు గురవుతున్నాయని, అలాంటి వారి ఆత్మగౌరవాన్ని పెంచడమే తమ లక్ష్యమని మాధవ్ తెలిపారు. ముఖ్యంగా క్షురక వృత్తిలో ఉన్న నాయిబ్రాహ్మణులను చిన్నచూపు చూస్తున్నారని, వారు బలహీనులు కాదని, బలవంతులని సమాజానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. నాయిబ్రాహ్మణులకు నాదస్వరం వాయించడంతో పాటు ధన్వంతరి ఆయుర్వేదంలో కూడా ప్రావీణ్యం ఉందని ఆయన గుర్తుచేశారు.ఈ నేపథ్యంలోనే నాయిబ్రాహ్మణుల అభ్యున్నతి కోసం బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవిని', 'స్వరం' అనే ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మాధవ్ ప్రకటించారు. లోక కల్యాణం కోసం, అన్ని వర్గాల ప్రజల క్షేమం కోసం దేశవ్యాప్తంగా యాగాలు కూడా నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. సమాజంలోని ప్రతి ఒక్కరి గౌరవాన్ని కాపాడటమే తమ పార్టీ ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.

# ఏఐ రెండంచుల కత్తి... మనిషి కంట్రోల్ దాటితే పెను ప్రమాదం

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రజలకు శక్తినిచ్చే అద్భుతమైన సాధనమని, అయితే దాన్ని మంచికి, చెడుకు కూడా ఉపయోగించే ప్రమాదం ఉందని ఎంఐటీకి చెందిన నిపుణుడు నీల్ థాంప్సన్ హెచ్చరించారు. ఏఐ అనేది రెండంచులు ఉన్న కత్తిలాంటిదని, దాని వాడకాన్ని బట్టి తీవ్రమైన పరిణామాలు ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రముఖ వార్తా సంస్థ ఎన్డీటీవీ నిర్వహించిన 'వరల్డ్ సమ్మిట్ 2025'లో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.
ఎన్డీటీవీ ప్రతినిధి శివ్ అరూర్తో జరిగిన ఒక చర్చా కార్యక్రమంలో థాంప్సన్ మాట్లాడుతూ.. ఏఐ వల్ల ఎదురయ్యే కొన్ని భయానకమైన పరిస్థితులను ఉదహరించారు. "ఏదైనా ఒక సంస్థపై అసంతృప్తిగా ఉన్న ఒక వ్యక్తి, ఏఐని ఉపయోగించి ప్రతిచోటా లక్షలాదిగా చెడు రివ్యూలతో ముంచెత్తితే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోండి. అలాగే, నిజమో కాదో తేల్చుకోలేని రీతిలో మీ ఈ-మెయిల్స్ బాక్సు నిండిపోతే అది ఎంత భయంకరంగా ఉంటుంది?" అని ఆయన ప్రశ్నించారు. కంప్యూటర్ల శక్తి పెరిగేకొద్దీ, వాటిని నియంత్రించడం ఒక పెద్ద సవాలుగా మారుతుందని ఆయన పేర్కొన్నారు.
ఏఐ వల్ల ఉత్పాదకత పెరుగుతుందని అంగీకరిస్తూనే, ఉద్యోగాల భద్రతపై ఆందోళనలను ప్రస్తావించారు. ఏదైనా ఒక ఉద్యోగం ఆటోమేషన్ అవుతుందనే భయం ఉంటే, సాంకేతిక సామర్థ్యాల అభివృద్ధికి, వాటిని పూర్తిగా అమలు చేయడానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని అర్థం చేసుకోవాలని సూచించారు. దీనినే ఆయన "ఏఐ లాస్ట్ మైల్ కాస్ట్స్" అని అభివర్ణించారు. కొత్త ఆలోచనల కోసం ఏఐని వాడటం అద్భుతమే అయినా, అది వంద శాతం కచ్చితమైనది కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. "ఏఐ చేసే చిన్న పొరపాట్లు కూడా ఊహించని తీవ్ర నష్టాలకు దారితీయవచ్చు" అని ఆయన స్పష్టం చేశారు.యుద్ధ క్షేత్రంలో ఏఐ వాడకంపై తలెత్తే నైతిక సందిగ్ధాల గురించి కూడా థాంప్సన్ మాట్లాడారు. "రెండు దేశాల మధ్య యుద్ధం లేదా మార్కెట్లో ప్రత్యర్థుల మధ్య పోటీ ఉన్నప్పుడు, వారు తమ సామర్థ్యాలను పెంచుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తారు. ఈ క్రమంలో, నిర్ణయాలు తీసుకోవడంలో మానవ ప్రమేయం ఆలస్యానికి కారణమవుతోందని భావిస్తే, ఆ నియంత్రణను ఏఐకి వదిలేసే ప్రమాదం ఉంది. ఇది నిజంగా పెను సవాళ్లను సృష్టిస్తుంది. దీనిని ఎలా నియంత్రించాలనే దానిపై మనం తీవ్రంగా ఆలోచించాలి" అని థాంప్సన్ వివరించారు. ఈయన ఎంఐటీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్లో ఫ్యూచర్టెక్ రీసెర్చ్ ప్రాజెక్ట్కు డైరెక్టర్గా వ్యవహరిస్తున్నారు.

## ఈసారి ధాన్యం కొనుగోలు పండుగలా జరగాలి

రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ ఏడాది ధాన్యం కొనుగోలు కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. విజయవాడలోని హెూటల్ వివాంతలో నేడు మంత్రి నాదెండ్ల అధ్యక్షతన అధికారులకు రాష్ట్ర స్థాయి వర్క్షాప్ జరిగింది. ఈ వర్క్షాప్ను ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై కార్పొరేషన్, సివిల్ సప్లై డిపార్ట్ మెంట్ సంయుక్తంగా నిర్వహించాయి.ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ, గత ఏడాది ధాన్యం కొనుగోలు సమయంలో క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలను ఈ ఏడాది ముందస్తు ప్రణాళికలతో పరిష్కరించుకోవాలని సూచించారు. ముఖ్యంగా గోనె సంచులు, లేబర్, ట్రాన్స్పోర్ట్ వంటి సదుపాయాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. గోనె సంచుల సరఫరాలో దళారులను అరికట్టడానికి జాయింట్ కలెక్టర్లు చొరవ తీసుకోవాలని, దీనికి సంబంధించి జిల్లా పోలీసు శాఖ నుంచి ప్రత్యేక విధివిధానాలు విడుదల చేస్తామని తెలిపారు.పీడీఎస్ బియ్యం రీసైక్లింగ్కు వ్యతిరేకంగా రైస్ మిల్లర్లు ఇచ్చిన హామీని అమలు చేయాలని అధికారులకు మంత్రి నిర్దేశించారు. ఈ అంశాన్ని అగ్రిమెంట్లలో స్పష్టంగా పొందుపరచాలని ఆదేశించారు. ఎఫ్ సీఐకి 60 రోజుల్లో బియ్యం సరఫరా చేసే రైస్ మిల్లులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.
ధాన్యం కొనుగోలు ప్రక్రియను రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పర్యవేక్షిస్తామని, ప్రతి అంశం డాష్బోర్డులో అందుబాటులో ఉంటుందని చెప్పారు. పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన అధికారులు పిలుపునిచ్చారు.
గత ఏడాది అకాల వర్షాల కారణంగా 30,000 టార్పాలను పంపిణీ చేసినట్లు గుర్తు చేస్తూ, ఈసారి కూడా అవసరాన్ని బట్టి ముందస్తుగా టార్పాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వంలో రైతులు ధాన్యం విక్రయంలో ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఫార్మర్ ఫ్రెండ్లీ విధానాల ద్వారా రైతులకు స్వేచ్ఛను కల్పించిందని అన్నారు. రైతులు తమకు నచ్చిన మిల్లుకు, నచ్చిన సమయంలో ధాన్యం విక్రయించుకునే
అవకాశం కల్పించామని చెప్పారు.
రైతులు సులభంగా వాట్సాప్లో "%ఎ×%" అని సందేశం పంపడం ద్వారా ధాన్యం విక్రయ ప్రక్రియలో చేరే సౌకర్యాన్ని కల్పించామని, విక్రయించిన 24 నుంచి 48 గంటలలోపే రైతు ఖాతాల్లో నగదు జమ చేసిన విషయాలను గుర్తు చేశారు.
ఈ వర్క్షాప్లో పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్, సివిల్ సప్లై కార్పొరేషన్ వీసీ %ఉ% ఎండీ ఢిల్లీ రావు, వ్యవసాయ శాఖ ఎండి మంజీర్ జిలాని, సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ ఆర్. గోవిందరావు, ఎఫ్ సీఐ జీఎం విజయ్ కుమార్ యాదవ్, ఆర్టీజీఎస్ సీఈవో ప్రసంగించారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని 26 జిల్లాల జాయింట్ కలెక్టర్లు, సివిల్ సప్లై డీఎంలు, డీఎస్ఓలు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## దళారీలను నమ్మి మోసపోవద్దు: టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

తిరుమల శ్రీవారి దర్శనం విషయంలో భక్తులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, దళారుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్ బీఆర్ నాయుడు హెచ్చరించారు. వీఐపీ బ్రేక్ దర్శనాలు, ఆర్జిత సేవల వంటి అత్యంత డిమాండ్ ఉన్న టికెట్లు ఇప్పిస్తామంటూ కొందరు మోసగాళ్లు అమాయక భక్తులను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.
ఈ మోసగాళ్లు తమను తాము టీటీడీ కార్యాలయాల్లో పనిచేసే అధికారులుగా, మంత్రులు లేదా ఇతర ప్రజాప్రతినిధుల పేషీ సిబ్బందిగా పరిచయం చేసుకుంటున్నారని చైర్మన్ వివరించారు. ఇలా భక్తులను నమ్మించి వారి నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడుతున్న ఘటనలు తమ దృష్టికి అనేకం వచ్చాయని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో భక్తులు ఎవరూ మధ్యవర్తులను ఆశ్రయించవద్దని ఆయన గట్టిగా విజ్ఞప్తి చేశారు.దర్శన టికెట్లు, వసతి గదుల కోసం కేవలం టీటీడీ అధికారిక వెబ్సైట్ ద్వారానే బుక్ చేసుకోవాలని బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. మధ్యవర్తుల ద్వారా ప్రయత్నించి ఆర్థికంగా నష్టపోవద్దని సూచించారు. ఇప్పటికే భక్తులను మోసం చేస్తున్న దళారులను గుర్తించి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు టీటీడీ ఒక ప్రత్యేక డ్రైవ్ను ప్రారంభించిందని ఆయన వెల్లడించారు.ఎవరైనా మధ్యవర్తులు తమను సంప్రదిస్తే, భక్తులు వెంటనే టీటీడీ విజిలెన్స్ విభాగానికి గానీ, స్థానిక పోలీసులకు గానీ సమాచారం అందించాలని కోరారు. అందరూ కలిసికట్టుగా తిరుమల పవిత్రతను కాపాడుకుందామని, క్షేత్రాన్ని దళారుల బారి నుంచి సురక్షితంగా ఉంచుదామని బీఆర్ నాయుడు పిలుపునిచ్చారు.

## ఈ ఏడాది కూడా ప్రయాణంలోనే దీపావళిని జరుపుకోవాల్సి వస్తోంది

ఆంధ్రప్రదేశ్ యువతకు ఉపాధి, నైపుణ్య రంగాల్లో కొత్త అవకాశాలు సృష్టించడమే లక్ష్యంగా నారా లోకేశ్ ఆస్ట్రేలియా పర్యటనకు బయల్దేరారు. 'స్పెషల్ విజిటర్స్ ప్రోగ్రాం'లో భాగంగా ఏడు రోజుల పాటు ఈ పర్యటన కొనసాగనుంది. ఈ పర్యటన ద్వారా రాష్ట్రానికి కొన్ని ఆస్ట్రేలియన్ కంపెనీల పెట్టుబడులను తీసుకురాగలిగితే, అదే మన ప్రజలకు ఉత్తమమైన దీపావళి కానుక అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు ట్వీట్ చేశారు."ఆంధ్రప్రదేశ్ యువత భవిష్యత్తు, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా నేను ఈ రోజు ఆస్ట్రేలియా పర్యటనకు బయల్దేరాను. 'స్పెషల్ విజిటర్స్ ప్రోగ్రామ్' కింద ఏడు రోజుల పాటు ఇక్కడ పర్యటించనున్నాను. ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం మన యువతకు అంతర్జాతీయ స్థాయిలో కొత్త అవకాశాల ద్వారాలు తెరవడమే.ఇందులో భాగంగా ఆస్ట్రేలియాలోని ప్రముఖ యూనివర్సిటీల అధిపతులు, టాప్ కంపెనీల సీఈఓలు, నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రులతో సమావేశం కాబోతున్నాను. ఈ చర్చల ద్వారా మన రాష్ట్ర యువతకు ఉన్నత విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకు ఒక మార్గం సుగమం చేయాలనేది నా సంకల్పం.అదే సమయంలో, అమెరికా టారిఫ్ల కారణంగా ఇబ్బందులు పడుతున్న మన సముద్ర ఉత్పత్తుల ఎగుమతిదారులకు అండగా నిలవాలనుకుంటున్నాను. వారికి కొత్త మార్కెట్లను అన్వేషించేందుకు ఆస్ట్రేలియన్ సీఫుడ్ అసోసియేషన్తో ప్రత్యేకంగా సమావేశమై చర్చిస్తాను. అలాగే, ఇక్కడ ఎంతో ఉత్సాహంగా ఉండే మన తెలుగు ప్రవాసులతో కూడా కాసేపు సమయం గడపనున్నాను. వారి ఆలోచనలు, సలహాలు నాకు ఎప్పుడూ కొత్త శక్తిని ఇస్తాయి.ఈ ఏడాది కూడా సీఐఐ రోడ్షో కారణంగా దీపావళిని ప్రయాణంలోనే జరుపుకోవాల్సి వస్తోంది. కానీ, ఈ పర్యటన విజయవంతమై కొన్ని ఆస్ట్రేలియా కంపెనీలు మన ఆంధ్రప్రదేశ్లో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తే, మన ప్రజలకు అంతకంటే విలువైన పండుగ బహుమతి మరొకటి ఉండదు. అదే నేను కోరుకునే అసలైన పండుగ" అని లోకేశ్ వివరించారు.

## మంత్రులు స్పందిస్తున్నారు కదా అని నేతలు మౌనంగా ఉంటే ఎలా?

- మొదటి పేజి తరువాయి

సీనియర్ నేతలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన చంద్రబాబు, మద్యం కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ కొనసాగుతోందని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టత ఇచ్చారు. దర్యాప్తులో ఎటువంటి రాజకీయ జోక్యం ఉండదని ఆయన హామీ ఇచ్చినట్లు సమాచారం.మరోవైపు, విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు మార్గం సుగమం కావడంపై నేతలు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి ఇంత పెద్ద ప్రాజెక్టును తీసుకువచ్చినందుకు వారు ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, వర్ల రామయ్య సహా పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## పాకిస్థాన్లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ రేంజ్లోనే ఉంది

- మొదటి పేజి తరువాయి

రాజ్నాథ్ సింగ్ సందర్శిం చారు. అక్కడ తొలి విడత బ్రహ్మోస్ క్షిపణులు ఉత్పత్తి పూర్తయింది. వాటిని కేంద్ర ప్రభుత్వం సైన్యానికి అప్పగించింది. ఉత్తర ప్రదేశ్ రక్షణ పరిశ్రమ కారిడార్కు ఇది ఒక మైలురాయిగా నిలుస్తుందని రాజ్నాథ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత్ వద్ద ఉన్న అత్యాధునిక క్షిపణి సామర్థ్యాల నుంచి పాకిస్థాన్ తప్పించుకోలేదని వ్యాఖ్యానించారు. పాకిస్థాన్ దుస్సాహసానికి ఒడిగడితే ఊహించని రీతిలో ప్రతిస్పందన ఉంటుందని స్పష్టం చేశారు.

## ప్రశాంత్ కిశోర్ పార్టీ గురించి ఎన్నికల తర్వాత మాట్లాడుకుందాం

- మొదటి పేజి తరువాయి

నేపథ్యంలో ఓ వార్తా సంస్థతో ఆయన మాట్లాడుతూ, బీహార్లో ఎన్డీయే కూటమి మరోసారి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలకు ఓటమి భయం పట్టుకుందని, వారి కూటమికి ఎవరు నాయకత్వం వహిస్తారో, ఎవరు ఎక్కడి నుంచి పోటీ చేస్తారో వారికే తెలియదని ఎద్దేవా చేశారు.మోదీ ప్రధానమంత్రి అయినప్పటి నుంచి బీహార్లో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. కిడ్నాప్లు, కుల ఘర్షణలకు తెరపడిందని అమిత్ షా అన్నారు. గత పాలనలో బీహార్లో ఏమాత్రం అభివృద్ధి జరగలేదని, గత ఇరవై ఏళ్ల కాలంలో దానిని పూడ్చామని తెలిపారు. ఇప్పుడు బలమైన పునాదులపై నిర్మాణాలు చేపడతామని ఆయన అన్నారు.కొత్త ముసుగు ధరించి ఆటవిక రాజ్యాన్ని తిరిగి తీసుకురావాలని ఆశిస్తున్న వారిని ఓటర్లు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. బీహార్లో పరిశ్రమలకు సరిపడే భూములు లేకపోవచ్చని, కానీ నాణ్యమైన శ్రామిక శక్తి ఉందని అన్నారు. రాష్ట్రాన్ని ఏఐ హబ్గా మార్చాలనే ఆలోచనలో ఉన్నట్లు ఆయన వెల్లడించారు.

## పాక్-ఆఫ్ఘన్ వివాదాన్ని పరిష్కరించడం నాకో లెక్క కాదు.. ఎంతో చేసినా నోబెల్ రాలేదు

- మొదటి పేజి తరువాయి

ఆ వివాదాన్ని పరిష్కరించడం తనకు చాలా సులువైన పని అని ఆయన అభివర్ణించారు. వైట్హౌస్లో విలేకరులతో మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. "పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య ఘర్షణ జరుగుతున్న విషయం నాకు తెలుసు. నేను తలచుకుంటే ఆ సమస్యను పరిష్కరించడం చాలా తేలిక. ఇది నా తొమ్మిదో లక్ష్యం అవుతుంది. ప్రస్తుతానికి నేను అమెరికాను నడపాలి, కానీ యుద్ధాలను పరిష్కరించడం నాకిష్టం" అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా, అణుశక్తి దేశాలైన భారత్-పాకిస్థాన్ మధ్య శాంతిని నెలకొల్పింది తానేనని ట్రంప్ మరోసారి తన పాత వాదనను వినిపించారు. అయితే, ఆయన వాదనను గతంలోనే భారత ప్రభుత్వం గట్టిగా ఖండించింది. ఇరు దేశాల డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) మధ్య జరిగిన ప్రత్యక్ష చర్చల ఫలితంగానే కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని భారత్ ఎప్పటినుంచో స్పష్టం చేస్తోంది.ఇంత చేసినా తనకు నోబెల్ శాంతి బహుమతి రాకపోవడంపై ట్రంప్ అసంతృప్తి వ్యక్తం చేశారు. "నేను ఎనిమిది యుద్ధాలు ఆపాను. రువాండా, కాంగో, భారత్-పాకిస్థాన్ వంటి ఎన్నో వివాదాలు పరిష్కరించాను. ప్రతీసారి, 'ఈ యుద్ధం ఆపితే మీకు నోబెల్ బహుమతి వస్తుంది' అని అనేవారు. కానీ నాకు రాలేదు. ప్రాణాలు కాపాడటం తప్ప నాకు వేరే విషయాలపై ఆసక్తి లేదు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. తనకంటే ముందున్న ఏ అధ్యక్షుడు ఒక్క యుద్ధాన్ని కూడా ఆపలేదని, తాను మాత్రం కోట్లాది మంది ప్రాణాలను కాపాడానని ఆయన పేర్కొన్నారు.

## ప్రజల కోసమే రూ. 8 వేల కోట్ల నష్టం భరిస్తున్నాం

- మొదటి పేజి తరువాయి

ఆయన విమర్శించారు.స్వచ్ఛ ఆంధ్ర సాధన కోసం ప్రతి నెలా ఒక ప్రత్యేక థీమ్తో ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. గాలి కాలుష్యం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఏటా 70 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాయు కాలుష్యం వల్ల ప్రజలు శ్వాసకోశ, గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని, దీనిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజా రవాణాను ప్రోత్సహించడం, మొక్కలు నాటడం, సౌర విద్యుత్ వినియోగాన్ని పెంచడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు.'సూపర్ జీఎస్టీ' విధానంలో భాగంగా, సోలార్ విద్యుత్పై జీఎస్టీని భారీగా తగ్గించామని మంత్రి వివరించారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్ర ఖజానాకు ఏటా రూ. 8 వేల కోట్ల నష్టం వాటిల్లుతున్నా, కేవలం ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే ఈ భారాన్ని మోస్తున్నామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్' అవగాహన ర్యాలీని కూడా ఆయన ప్రారంభించారు.

# చెక్ డాం. మరమ్మతులు చేయించండి అయ్యా ..

**టిడిపి యువ నాయకుడు. పట్టిబోయిని శంకర్ నాయుడు దృష్టికి తీసుకువెళ్లిన ములుశోభ గ్రామ ప్రజలు.**

**పెన్ పవర్ హుకుంపేట అక్టోబర్ 18.** హుకుంపేట మండలం ములు శోభ. గ్రామ ప్రజలు మా గ్రామంలో చెక్ డాం మరమతులకు గురైందని అది నిరుపయోగంగా ఉందని టిడిపి యువ నాయకుడు పట్టిపోయిన శంకర్ నాయుడు కు గ్రామస్తులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా శంకర్ నాయుడు మాట్లాడుతూ పట్టిబోయిన శంకర్ నాయుడు మాట్లాడుతూ అరకు ఇంచార్జ్ దొర దృష్టికి తీసుకెళ్తానని. సమస్యను పరిష్కరిస్తానని. ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ములు శోభ గ్రామస్తులు వార్డ్ నెంబర్స్ తదితరులు పాల్గొన్నారు



పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# సూర్యుడి శక్తితో ప్రతి ఇంటికి వెలుగు


- రెండు నెలల్లో 70 వేల యూనిట్ల లక్ష్యం
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశాలు



**పెన్ పవర్ అక్టోబర్ 18.** పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా ప్రతి ఇంటిపై సోలార్ విద్యుత్ యూనిట్లు ఏర్పాటు చేసుకునే లా ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాల ని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లో పథకం అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ, రాబోయే రెండు నెలల్లో జిల్లాలో 70 వేల పీఎం సూర్య ఘర్ యూనిట్లు ఏర్పాటు చేయాలని సూచిం చారు. ప్రతి నియోజకవర్గంలో కనీసం 10 వేల యూనిట్లు ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకోవాలని తెలిపారు. ప్రజల్లో పథకం గురించి అవగాహన తక్కువగా ఉండటంతో, విద్యుత్ శాఖ, గ్రామ/వార్డు సచివాలయ సిబ్బంది, స్వయం సహా యక సంఘాల మహిళలు ప్రజలకు పథకం ప్రయోజనాలు వివరించాలని ఆయన సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి సౌర విద్యుత్ అందించే ఈ పథకం ద్వారా విద్యుత్ బిల్లులు తగ్గుతాయి. ప్రభుత్వం సబ్సిడీ, బ్యాం కు రుణాలు, జీఎస్టీ తగ్గింపు వంటి అంశాలపై ప్రజలకు స్పష్టత కల్పించాలి. సచివాలయాల వారీగా టార్గెట్లు పెట్టి పనిని వేగవంతం చేయాలి అన్నారు. యూనిట్ల ఏర్పాటు సులభతరం చేసేందుకు గ్రామ,వార్డు కార్యదర్శులకు వెండర్ల ద్వారా ఇన్సెంటివ్ ఇవ్వాలని సూచించారు. ఈ పథకం అందరికీ అందుబా టులో ఉంది. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ దీన్ని వినియోగించుకోవాలి అని కలెక్టర్ అన్నారు.

ఏపీఈపిడిసిఎల్ ఎస్.ఇ. శ్యాంబాబు మాట్లా డుతూ ఒక కిలోవాట్ యూనిట్‌కి సుమారు రూ 65,000 ఖర్చవుతుంది. ప్రభుత్వం రూ 30,000 వరకు సబ్సిడీ ఇస్తుంది. దీని ద్వారా నెలకు సు మారు 150 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవు తుంది. ఇంటి పైకప్పుపైన గానీ, ఖాళీ ప్రదేశంలో గానీ 10%ఇ%10 అడుగుల స్థలం అవసరం ఉంటుం ది. రెండు కిలోవాట్ యూనిట్ కోసం రూ 1.25 లక్షలు ఖర్చవుతాయి, ఇందులో ప్రభు త్వం రూ 60,000 సబ్సిడీ ఇస్తుంది. ఉత్పత్తి అయ్యే విద్యుత్తును లబ్ధిదారు వాడుకున్న తర్వాత మిగిలిన విద్యుత్తును ప్రభుత్వం యూనిట్‌కు రూ 2.09 చొప్పున కొనుగోలు చేస్తుంది. బ్యాం కులు 6% వడ్డీతో రుణాలు ఇస్తున్నాయి. ఒకసారి పెట్టుబడి పెడితే దీర్ఘకాలం విద్యుత్ భారముండదు అని వివరించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా పరిషత్ సీఈఓ నారాయణమూర్తి, జిఎస్‌డబ్ల్యూఎస్ జిల్లా అధికారి ఉషారాణి, జోనల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, యూసిడీ అధికారులు పాల్గొన్నారు.



# శ్రీ మరిడిమాంబ జాతరకు వాసుపల్లి గణేష్ రూ.10,000 విరాళం

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 18 :** కోడిపందాలవారి వీధిలో శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవం సంద ర్భంగా దక్షిణ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ రూ.10,000 విరాళం అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు సింహాద్రి ప్రసాద్ ద్వారా సహాయం కోరగా, వెంటనే స్పందించిన వాసు పల్లి గణేష్ సొంత నిధులతో ఈ విరాళాన్ని పండుగ కమిటీకి ఆశీలమెట్ట కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లా డుతూ,ప్రతి సంవత్సరం జరిగే శ్రీ మరిడిమాంబ జాతర మహోత్సవం ప్రజల భక్తి విశ్వాసాలకు నిదర్శనం. అమ్మవారి ఆశీస్సులతో అందరి ఇళ్ళలో ఆనందం, ఐశ్వర్యం వెల్లివిరియాలని కోరుకుంటున్నా" అని తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ చేసిన సహా యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన దక్షిణ నియోజకవర్గంలో ఎప్పుడూ ప్రజల పక్షాన నిలి చి, ప్రతి సామాజిక, సాంస్కృతిక కార్యక్రమంలో ముందుండి సహాయం చేస్తారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు సనపల రవీంద్ర భారత్, జిల్లా ఆర్.టి.ఐ. సెక్రటరీ అరుగుల రాజు, స్టేట్ కల్చర్ వింగ్స్ సెక్రటరీ కం టుముచ్చు సాగర్, 38వ వార్డు ప్రెసిడెంట్ గుర్జ పు రవి, సౌత్ కల్చర్ వింగ్స్ ప్రెసిడెంట్ సూర్య నాయుడు, 38వ వార్డు యూత్ ప్రెసిడెంట్ చేపల నూకరాజు బుడ్డి, అలాగే ఆలయ కమిటీ సభ్యులు శరగఫణి, చంద్రరావు, మొశు, మాది హీరోషు, ఎద్దు వీరబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

# రాకపోకలకు జీవం చేరుస్తున్న వల్లభాయ్ పటేల్ బ్రిడ్జ్

**నవంబర్ మొదటి వారంలో ప్రజల వినియోగానికి సిద్ధం**





**ములగాడ, పెన్ పవర్, అక్టోబర్ 18 :** విశాఖపట్నం నగరంలోని పారిశ్రామిక ప్రాంతం సిటీ ప్రాంతాలను కలిపే కీలకమైన వల్లభాయ్ పటేల్ పారలల్ బ్రిడ్జ్ డాక్యార్డ్ బ్రిడ్జి మరలా కొత్త రూపంలో దర్శనమివ్వనుంది. దశాబ్దాల క్రితం నిర్మితమైన ఈ వంతెన పాడై రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగించడంతో, పోర్టు యాజమా న్యం సుమారు ?30 కోట్లు వ్యయంతో ఆధునిక సాంకేతికతతో పునర్నిర్మాణ పనులు చేపట్టింది.

ప్రస్తుతం చివరి దశలో ఉన్న ఈ వంతెనను నవంబర్ మొదటి వారంలో ప్రారంభించేందుకు పోర్టు అధికారులు అహర్నిశలు శ్రమిస్తున్నారు. పనుల పురోగతిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు పి.జి. వి.ఆర్.నాయుడు గణబాబు శనివారం స్వ యంగా సందర్శించి సమీక్షించారు. నిర్మాణా నికి సంబంధించిన పలు సూచనలు, సలహాలు అధికారులు, ఇంజనీర్లకు అందించారు.

ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ

పశ్చిమ నియోజకవర్గాన్ని రెండు భాగాలుగా కలిపే ఈ వంతెన ప్రజలకు, పారిశ్రామిక కార్మికు లకు ఎంతో అవసరం. సుమారు ఏడాదిన్నరుగా రాకపోకలు నిలిచిపోయాయి. నవంబర్ మొద టి వారంలో ఈ వంతెనను ప్రజల వినియోగానికి అందిస్తాం. అంతర్జాతీయ సమ్మిట్‌లు, ఐఎఫ్ఎస్సీ వంటి ఈవెంట్లకు వచ్చే దేశీయ, విదేశీ ప్రతినిధులు కూడా ఈ వంతెనను ఉపయోగిం చేలా మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తు న్నాం అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్‌చార్జ్ అంగ ప్రశాంతి, టీడీపీ అనుబంధ సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మణరావు ప్రధాన కార్యదర్శి నాగార్జునరావు ప్రధాన కార్యదర్శి శ్రీను , వర్క్స్ కమిటీ సభ్యులు నాయుడు యూనియన్ అధ్యక్షులు శేఖర్ యూనియన్ ప్రతినిధులు పరమేశ్, శివ, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమ నియోజకవర్గ ప్రజలు, పారిశ్రామిక కార్మికులు, కార్మిక సంఘాలు గణబాబు కృషికి కృతజ్ఞతలు తెలుపుతూ, వంతెన పునర్నిర్మా ణానికి సహకరించిన పోర్టు యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# జీవ నియంత్రణ పద్ధతులపై అవగాహన కార్యక్రమం



**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 18:-** ఉద్యాన పరిశోధనా స్థానం చింతపల్లి లో ఉద్యాన పరిశోధన స్థానం అంబాజీపేట వారిచే "జీవనియంతన పద్ధతులపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించడం జరిగింది. పసుపు మరియు మిరియాలు పండించే రైతులకు , పసుపు మరియు మిరియాలు పంటల సాగు లో తెగులు మరియు కిటకాలలో జీవనియంత్రనా పద్ధతుల పై మరియు సాగులో మెలకువలపై శిక్షణ కార్యక్రమం జరిగింది .రైతులు పసుపు విత్తనశుద్ధి చేసుకోవడం, ఎత్తుమడుల్లో వేసుకోవడం వల్ల దుంపకుళ్ళు రాకుండా మరియు అధిక దిగుబడి సాధించడానికి సేంద్రియ వ్యవసాయ పద్ధతులలో పోషకాలు ఇవ్వడం ద్వారా అవకాశం ఉంటుంది అని శ్రీమతి చెట్టి బిందు ఉద్యాన శాస్త్రవేత్త మరియు అధిపతి తెలిపారు.

అలాగే పసుపు లో జీవనియంత్రణ పద్ధతి త్రైకోదర్మ ద్వారా తెగుళ్ల యాజమాన్యం గురించి వివరంగా డాక్టర్ నిరాజ్ శాస్త్రవేత్త ( తెగుళ్ల విభాగం తెలిపారు. చిడపెడలు మరియు కీటకాల నియంతనలో వేపనూనె యొక్క ప్రాముఖ్యతను డాక్టర్ బి . స్వర్ణలత రీసెర్చ్ అసోసియేట్ ( కీటక విభాగం ) హెచ్ ఆర్ ఎస్ అంబాజీపేట రైతులకు వివరించారు. అభివృద్ధి పరిచిన రకాలు అలాగే మెలకువలు పాటించడం వల్ల నాణ్యమైన పసుపు మిరియాలుపండించవచ్చునని చెట్టి బిందు తెలిపారు. పసుపు మరియు మిరియాల సాగులో ప్రకృతి వ్యవసాయం మరియు పంటకు కావలసిన పోషకాలు జీవామృతం ద్వారా పొందవచ్చునని డాక్టర్ కే అప్పలరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైకోడర్మా వాడకం పై డెమో ఇవ్వడం జరిగింది దానితో పాటుగా త్రిచోడర్మ్ పాకెట్స్ ను పంపిణీ ఉద్యాన పరిశోధన స్థానం అంబాజీపేట వారు అఖిల భారత సమన్వయ పరిశోధన ప్రాజెక్ట్ ( బయో కంట్రోల్) ద్వారా చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో చెట్టి బిందు, సైంటిస్ట్ మరియు అధిపతి, టాటా ట్రస్ట్ టెక్నికల్ ఎక్స్పర్ట్ డాక్టర్ కే అప్పలరాజు మరియు స్టాఫ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి చింతపల్లి మండలం లోని వివిధ గ్రామాల రైతులు పాల్గొనడం జరిగింది.



# మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ పై ప్రజా ఉద్యమం.

**కోటి సంతకాల సేకరణ ప్రారంభించిన శాసన సభ్యులు అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస. విశ్వేశ్వర రాజు.**



**పాడేరు,పెన్ పవర్,అక్టోబర్ 18:** ప్రభుత్వ మెడికల్ కాలేజీలు కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రైవేటీకరణ పై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తూ ఈరోజు పాడేరు నియోజకవర్గం పాడేరు మండలం ఇరడపల్లి పంచాయితీ బొడ్డపుట్టు గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించి. ఎమ్మెల్యే మరియు నాయకులు గ్రామస్థులు కలిసి మొదటి సంతకాలు చేసి ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి ఉద్దేశించి ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి గారు వైద్య విద్య పట్ల విప్లవం తీసుకొచ్చి రాష్ట్ర ప్రజలకు మంచి చెయ్యాలని రాష్ట్ర వ్యాప్తంగా 17 మెడికల్ కాలేజీలు తీసుకొచ్చి అదే మన గిరిజన ప్రాంతంలో మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం కేజీహెచ్ కి వెళ్ళే పరిస్థితులు చూస్తున్నాం. అత్యవసర సేవలు అందక మార్గ మధ్యలో ప్రాణాలు కోల్పోతున్నారు, అలాంటి పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డి గిరిజన ప్రాంత ప్రజలకు మంచి సేవలు అందించాలని మంచి మనసుతో మన జిల్లా కేంద్రంలో పాడేరు లో ఒక మెడికల్ కాలేజీ నిర్మించడం మనకు దేవుడిచ్చిన వరం అని అన్నారు. ఇలాంటి దేవాలయాలు చంద్రబాబు నాయుడు ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తే ఎలా ఊరుకుంటాం అందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రజలు తరుపున రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాలు చేసి ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పెద్ద ప్రజా ఉద్యమం చేసి కాపాడుకుందాం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాడేరు మండల పార్టీ అధ్యక్షులు సీధరి రాంబాబు, స్థానిక సర్పంచ్ గల్లెలి అశ్విజ, స్థానిక సూపర్ ఎంపీటీసీ ముదిలి సత్యనారాయణ,రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి కూతంగి సూరిబాబు,జిల్లా ప్రధాన కార్యదర్శి సీధరి మంగ్లన్న దొరా, కాడేలి సర్పంచ్ వనుగు బసవన్న దొరా, కించూరు సర్పంచ్ వంతాల రాంబాబు, గబ్బంగి సర్పంచ్ గొల్లోరి నీలకంఠం, సోమెలి లక్ష్మణ రావు,మండల యువజన అధ్యక్షులు గల్లెలి లింగమూర్తి ,మాజీ సర్పంచ్ నాగరాజు, నాయకులు కూడ సుబ్రమణ్యం,తమర్బ బాబుల్ నాయుడు, వార్డు మెంబర్ కొర్ర అర్జున్, కొర్ర నడిపన్న, కొర్ర నాగేశ్వర రావు, కిల్లో శ్రీను గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత...

- మండల ప్రత్యేక అధికారి ఎం. మంగమణి.....



**నాతవరం,పెన్ పవర్ (అక్టోబర్ 18):** పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి ఎం మంగమణి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రమైన నాతవరంలో గల మండల పరిస్థితి కార్యాలయం ఆవరణలో స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల ప్రత్యేక అధికారి ఎం.మంగమణి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంగమణి మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వలన అనేక అనర్ధాలు జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ, తోటి వారికి స్ఫూర్తిగా ఉండాలన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా సేకరణ వాహనాల్లో మాత్రమే వేయాలని కోరారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు స్వచ్ఛమైన గాలి ఆరోగ్యకరమైన జీవన విధానంపై విద్యార్థిలతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, తాసిల్దార్ ఏ వేణుగోపాల్,ఎంపీడీవో ఎం సత్య శ్రీనివాస్, డిప్యూటీ ఎంపీడీవో మూర్తి బాబు, ఏపీవో కొండాజి, ఏఓపి పార్థసారథి,పంచాయతీ కార్యదర్శులు, వెలుగు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## హిందూ ధర్మ పరిరక్షణ కు కృషి చేద్దాం

- బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు.



**పాడేరు,పెన్ పవర్,అక్టోబర్ 18:** గిరిజన ప్రాంతంలో హిందూ ధర్మ రక్షణ కు కృషి చేద్దాం అని బీజేవైఎం అరకు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు పేర్కొన్నారు, శనివారం హుకుంపేట మండలం గత్తుం గ్రామంలో సమర శత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో మండల ధర్మ ప్రచారక్ పాంగి ప్రభాకర్ తో కలిసి అయన పాల్గొన్నారు,అయోధ్య శ్రీ రాములవారి చిత్ర పటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంస్కృతి,సంప్రదాయాలను సంరక్షించుకోవాలని సూచించారు, విదేశీ వ్యామోహంలో పడి స్వధర్మాన్ని వీడ రాదని, ప్రతి హిందువు మన బంధువు అంటూ అందరూ కలిసి ఐక్యమత్యం గా ఉండాలని కోరారు,ఛత్రపతి శివాజీ మాతృమూర్తి జిజియా బాయ్ లాగా స్త్రీ మూర్తులు అందరూ తమ పిల్లలకు హిందూ ధర్మం గురించి చిన్న నాటి నుంచే అవగాహనా కల్పించి సన్మార్గం లో నడిచేలా ప్రోత్సాహించాలన్నారు, ఈ దీపావళికి స్వదేశీ వస్తువులు వాడుతూ మన చేతి వృత్తుల వారికీ ఆసరాగా నిలబడదాం అని పేర్కొన్నారు,ఈ కార్యక్రమం లో ఎస్ఎస్ఎఫ్ ప్రతి నిధులు భీమ్ నాయుడు, కొండబాబు, రాంబాబు, గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం.





**పెన్ పవర్ హుకుంపేట అక్టోబర్ 18**

వైస్సార్సీపీ అధ్యక్షులు మరియు మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు, అరకు శాసన సభ్యులు రేగం మత్యలింగం ఆదేశాలమేరకు హుకుంపేట మండలంలో గల మట్టం, గూడ పంచాయతీ ల లో హుకుంపేట మండల వైఎస్ఆర్ సీపీ పార్టీ అధ్యక్షులు పాంగి. అనిల్ ఆధ్వర్యంలోమెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ సీపీ రచ్చబండ కోటి సంతకాలు మద్దతు ఘనంగా నిర్వహించారు , (ఈ కార్యక్రమంలో, మాజీ వాణిజ్య విభాగం అధ్యక్షులు,

ఒంటుబు. శ్యాములు కోటిబాబు గూడ గ్రామ పంచాయతీ అధ్యక్షులు రేగం. సత్యారావు మట్టం గ్రామపంచాయతీ అధ్యక్షులు తిలక్, అశోక్ గడ్డంగి. సూరిబాబు మరియు గ్రామపంచాయతీ గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర పరిశుభ్రమైన గాలి పై విద్యార్థుల్లో చైతన్యం కల్పించాలి

- వాయు కాలుష్యాన్ని తగ్గించి - స్వచ్ఛమైన వాతావరణాన్ని కాపాడుకోవాలి
- ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ పిఒ తిరుమణి శ్రీపూజ





**పాడేరు, పెన్ పవర్,అక్టోబర్ 18 :** స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర పరిశుభ్రమైన గాలి అనే అంశంపై విద్యార్థుల్లో చైతన్యం కల్పించాలని వాయు కాలుష్యాన్ని తగ్గించి, స్వచ్ఛమైన వాతావరణాన్ని కాపాడుకోవాలని ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ పిఒ తిరుమణి శ్రీపూజ అన్నారు.

ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం ఈసారి పరిశుభ్రమైన గాలి అనే అంశంపై దృష్టి సారించింది. కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎం పి డి ఓ కార్యాలయం నుండి ఐటిడిఏ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడంతో పాటు పరిసరాలు శుభ్రం చేసి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించి కార్యక్రమంలో పాల్గొన్న అందరితో ప్రతిజ్ఞ చేయించారు.

అనంతరం ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ పిఒ తిరుమణి శ్రీపూజ మాట్లాడుతూ ?పరిశుభ్రమైన గాలి మాత్రమే కాదు.. పర్యావరణ శుద్ధి ముఖ్యం అని ప్రతి నెల మూడవ శనివారం ఈ కార్యక్రమాన్ని ఒక నిర్దిష్ట ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్నామన్నారు. ఈసారి పరిశుభ్రమైన గాలి కాన్సెప్ట్‌తో ముందుకు వెళ్ళమని, ముఖ్యంగా మనం పీల్చే గాలి, తాగే నీరు స్వచ్ఛంగా ఉండాలనే లక్ష్యంతో ఈ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ?విద్యార్థులు రోడ్ల పక్కన ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం ద్వారా స్థానికులలో, ముఖ్యంగా షాపుల యజమానులలో మార్పు వచ్చిందన్నారు. మనం క్లీన్ చేస్తున్నామని చూసి, షాపుల యజమానులు సైతం తమ పరిసరాలను వేగంగా శుభ్రం చేసుకుని, డస్ట్‌బిన్‌లో వ్యర్థాలను వేయడం గమనించామన్నారు. ఇలాంటి అవగాహన కల్పించడం చాలా ముఖ్యం అన్నారు. విద్యార్థులను ఇటువంటి కార్యక్రమం భాగస్వాములు చేయడం ద్వారా వారిలో అవగాహనా పెరుగుతుందన్నారు. మీరు ఉత్సాహవంతులైన విద్యార్థులు ఇక్కడ నేర్చుకున్న అంశాలను మీ కుటుంబాలలో, మీ చుట్టుపక్కల, మీరు చదువుకునే చోట్ల ఉన్న వారిలో అవగాహన కల్పించాలన్నారు.

సహాయ కలెక్టర్ సాహిత్ మాట్లాడుతూ గాలి స్వచ్ఛత కరువైతే, భవిష్యత్తులో మనం చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. పాలిథిన్ కవర్స్ వాడటం వల్ల కాలుష్యం ఎక్కువ అవుతుంది. దీనివల్ల మన చుట్టూ ఉన్న గాలి చెడిపోతుందిని, దయచేసి ఎవరూ కూడా ప్లాస్టిక్ కవర్స్‌ని వాడొద్దుని. ప్లాస్టిక్ కవర్స్ వాడినట్లయితే, ఆ ప్లాస్టిక్ కవర్స్ మట్టిలో కలవడానికి చాలా రోజులు పడుతుందని, దానివల్ల మనకి స్వచ్ఛమైన గాలి అనేది దొరకదు. ?కాబట్టి ఈరోజు మనం చేసిన ఈ చిన్న ప్రయత్నం చేద్దాం మనం ప్రతిజ్ఞ తీసుకుందాం. ఇప్పుడు నుంచి మనం ప్లాస్టిక్ కవర్స్‌ని వాడొద్దు, అలాగే స్వచ్ఛమైన గాలి ఉండేటట్టు చూసుకుందామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ?ఈ రోజు మాత్రమే కాకుండా, ప్రతిరోజు ఇంటిని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు.

మాజీ శాసన సభ్యులు గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రాన్ని పరిశుభ్రంగా, స్వచ్ఛంగా ఉంచడానికి ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను స్వీకరించాలన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో 'స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర' కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అలాగే కూటమి ప్రభుత్వంలో భాగమైన పవన్ కళ్యాణ్, నారా లోకేష్ గారి సహకారంతో ప్రతీ మూడవ శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ?ఈ రోజు జరిగిన కార్యక్రమంలో వాయు కాలుష్య నివారణ చర్యలు అనే అంశంపై ప్రత్యేక దృష్టి సారించారు. దీనిని 'సాసా' కార్యక్రమం పేరుతో ప్రజల్లోకి తీసుకువస్తున్నారు. ఈ కార్యక్రమాలు కేవలం నిర్వహణకే పరిమితం కాకుండా ఆచరణలో కూడా ఉండేలా అందరూ ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఆర్ డి వో ఎ%శీ%.వి.ఎస్. లోకేశ్వర రావు, గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు పి.బి.కె పరిమళ, డిఆర్డిఎ పిడి వి .మురళీ, గ్రామ వార్డ్ సచివాలయ నోడల్ ఆఫీసర్ పి ఎస్ కుమార్, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ , రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు మరియు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు .

## మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా డి. కృష్ణమూర్తి నాయక్.

**సమయానికి విధులకు హాజరుకాని ఇద్దరు పర్యవేక్షణ సిబ్బంది ఒక స్టాఫ్ నర్స్ కు సోకజ్ నోటీసులు జారీ.**









**పాడేరు,పెన్ పవర్,అక్టోబర్ 18:** ఈరోజు అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం పరిధి మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అకస్మికంగా తనిఖి చేసినట్టు అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి కృష్ణమూర్తి నాయక్ తెలియజేసారు.

మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ముందుగా అటెండెన్స్ ను మూమెంట్ రిజిస్టర్ ను పరిశీలించడం జరిగింది. వైద్యం కొరకు వచ్చిన రోగులను పరీక్షించి చికిత్సలు అందించారు. పి.హెచ్.సి కి వచ్చిన రోగులతో ముచ్చటించి గ్రామాలలో అధికంగా ప్రబలుతున్న రోగాలపై ఆరోగ్య విద్యను బోదించారు గ్రామాలలో క్షేత్ర స్థాయి సిబ్బంది ఇంటింటి సందర్శనలు గూర్చి, అందిస్తున్న వైద్య సేవల గూర్చి రోగులకు అడిగి తెలుసుకున్నారు. పి.హెచ్.సి లో ఉన్న అన్ని వార్డులను మరియు ప్రసూతి గదిని క్షుణ్ణంగా పరిశీలించి అపరిశుభ్రంగా ఉండటంతో సంబందిత సిబ్బందిపై అసహనం వ్యక్తం చేసారు. కేటాయించిన బాధ్యతలు విధిగా నిర్వర్తించాలని విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వ్యర్థాలను మరియు కాలం చెల్లిన మందులను కేటాయించిన ప్రదేశంలోనే ఖననం చేయాలని అన్నారు. సమయానికి విధులకు హాజరుకాని ఇద్దరు పర్యవేక్షణ సిబ్బంది మరియు ఒక స్టాఫ్ నర్స్ కు షోకాజ్ నోటిసు జారీచేయడం జరిగింది. అనంతరం ల్యాబ్ ను పరిశీలించి రోజువారిగా నిర్వహిస్తున్న రక్త పరీక్షలను పరిశీలించారు. ఇప్పటివరకు నమోదైన మలేరియా కేసుల వివరాలను, మలేరియా రోగులకు అందించిన చికిత్స గూర్చి అడిగి తెలుసుకున్నారు అన్ని రికార్డులను పరిశీలించారు. జ్వర లక్షణములతో వచ్చే రోగులకు జరుపు మలేరియా నిర్ధారణ రక్తపూతల నమోదు రికార్డును (యం.ఎఫ్ - 2) సక్రమంగా నిర్వహించని ల్యాబ్ టెక్నీషియన్స్ ను మందలించడం జరిగింది. పి.హెచ్.సి లో అందుబాటులో ఉన్న మందులను పరిశీలించారు మలేరియా, డయేరియా మరియు ఇతర వ్యాధుల అత్యవసర మందులు, అన్నిరకాల వ్యాక్సిన్ లు కుక్కకాటు, పాముకాటు వ్యాక్సిన్ లను ముందస్తు ఇండేంట్లను పంపి సరిపడా మందులను అందుబాటులో ఉంచుకోవాలని ఫార్మసిస్ట్ కు సూచించడం జరిగింది.

అల్లూరి జిల్లా పరిధిలో ఉన్న 64 పి.హెచ్.సిలను త్వరలో సందర్శించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు చర్యలు తీసుకుంటానని అందుకు పరిధి వైద్యాధికారులు మరియు సిబ్బంది సమిష్టిగా కృషిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అన్నారు. ఈ కార్యాక్రమంలో పి.హెచ్.సి మినుములూరు సిబ్బంది పాల్గున్నారు.

# వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భారీ అన్నసమారాధన





**గాజువాక: పెన్ పవర్ ,అక్టోబర్ 18** జీవీఎంసీ 65వ వార్డు వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో ఆలయ సేవకులు వారి ఆర్థిక సహాయంతో అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం నిర్వహించారు . ముఖ్య అతిథులు చేతులు మీదుగా అన్న ప్రసాదం వితరణ జరిగినది. ముఖ్య అతిథులు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామిని కొలిచిన వారికి కోరిన కోరికలు ఏడు వారాలు స్వామివారి దీక్షలు చేసి స్వామి వారి దీక్ష చేసినవారికి స్వామివారి నిదర్శఉంటుందని అన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు అడపాల నరసింహాచార్యులు పర్యవేక్షణలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహించారు. బుధవారం అమావాస్య సందర్భంగా కాలభైరవ స్వామికి మహాభిషేకం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. కార్తీక మాసం సందర్భంగా ఆకాశ దీపారాధన తేదీ 21 - 10 - 25 నుండి 20- 11- 25 వరకు ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు భక్తులు పాల్గొంటారని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో గాజువాక అయ్యప్ప స్వామి పీఠం గౌరీ పరమేశ్వరుల ఆలయ కమిటీ సభ్యులు గుణ శ్రీనివాస్ రావు, సావిత్రమ్మ,ఉషారాణి,పద్మ, హిమజ, చిట్టమ్మ, లక్ష్మి, కాంతమ్మ, మంగమ్మ ,నాగమణి, పైడమ్మ ,రమ ,కుమారి మరియు ఆలయ కమిటీ సభ్యులు ఆలయ పోషకులు ఆలయానికి ఆర్థికంగా సహాయం చేసిన భక్తులందరూ పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మేధావుల విభాగం అధ్యక్షులుగా పైల పోతురాజు....



**నాతవరం,పెన్ పవర్ (అక్టోబర్ 18):**నర్సీపట్నం మాజీ శాసనసభ్యులు పెట్ల ఉమాశంకర్ గణేష్ ప్రతిపాదనతో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నాతవరం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మేధావుల విభాగం అధ్యక్షులుగా పైల పోతురాజు నియమిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది.అయితే గతంలో పోతురాజు రాష్ట్ర పామాయిల్ కార్పొరేషన్ డైరెక్టర్ గా,వైసిపి మండల పార్టీ అధ్యక్షులుగా పార్టీకి విశేష సేవలు అందజేశారు.ఈ సందర్భంగా పైల పోతురాజు మాట్లాడుతూ పార్టీ నా మీద నమ్మకంతో మేధావులు విభాగం అధ్యక్షుడిగా నియమించినందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి,మాజీ శాసనసభ్యులు పెట్ల ఉమా శంకర్ గణేష్ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ పార్టీ పటిష్టతకు,బలోపేతానికి మరింత కృషి చేస్తానని ఆయన అన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మొక్కలు నాటిన సర్పంచ్ సిరిబాల బుజ్జి బాబు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,అక్టోబర్ 18:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దేవరపల్లి సచివాలయం పరిధిలో శుక్రవారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జిబాబు మొక్కలు నాటడం ద్వారా పచ్చదనాన్ని ప్రోత్సహించారు.ఈ సందర్భంగా సచివాలయం సెక్రటరీ సామి నాయుడు,కూటమి నాయకులు రామారావు, రాజారావు, పీసా సెక్రటరీ రామలింగం, సచివాలయం సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని, పచ్చదనం పెంపొందించడంలో అందరూ భాగస్వాములవ్వాలని సర్పంచ్ బుజ్జిబాబు పిలుపునిచ్చారు.

## పంటల భీమా పథకంపై గ్రామ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,అక్టోబర్ 18:** ప్రధాన మంత్రి పంటల భీమా పథకం లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు గ్రామ రెవిన్యూ అధికారుల కోసం ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంట కోత ప్రయోగాల ప్రాధాన్యంపై వివరమైన అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి డి. గిరి బాబు మాట్లాడుతూ, “రైతులు పంట భీమా ప్రయోజనాలు పొందాలంటే పంట కోత ప్రయోగాలు అత్యంత కీలకమైనవి. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు భీమా అందించడంలో ఈ ప్రయోగాలే ప్రధాన ఆధారంగా ఉంటాయి” అని తెలిపారు.కార్యక్రమంలో తహసీల్దార్ అన్నజిరావు, సహాయ గణాంక అధికారి కె. శివగణేష్, గ్రామ వ్యవసాయ సహాయకులు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు. రైతులకు భీమా పథకం అమలులో గ్రామ స్థాయిలో అధికారులు కీలకపాత్ర పోషించాలని, సమయానుకూలంగా ప్రయోగాలు నిర్వహించాలని అధికారులు సూచించారు.

## పిఎం జన్మన్ గృహ నిర్మాణ పనులను పరిశీలించిన సర్పంచ్ కుందేరి రామకృష్ణ



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,అక్టోబర్ 18:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనపల్లి పంచాయతీ నల్లబెల్లి గ్రామంలో పిఎం జన్మన్ గృహ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ పనులను దామనపల్లి పంచాయతీ సర్పంచ్ కుందేరి రామకృష్ణ శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పీఎం జన్మన్ గృహ నిర్మాణ పనులను డిసెంబర్ 31లోపు పూర్తి చేయాలని సూచించారు. గడువులోపు ఇళ్లు పూర్తి చేయలేకపోతే తదుపరి బిల్లులు విడుదల చేయబోమని ప్రభుత్వం ఇప్పటికే స్పష్టంచేసిందని ఆయన గుర్తుచేశారు. పీఎం జన్మన్ పథకంలో ఇళ్లు మంజూరు అయిన ప్రతి లబ్ధిదారుడు గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సర్పంచ్ సూచించారు. అనంతరం గ్రామ ప్రజలు మాట్లాడుతూ బిల్లులు సకాలంలో విడుదల కావడం లేదని, దాంతో గృహ నిర్మాణ పనులు ఆలస్యమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు త్వరగా విడుదల అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని సర్పంచ్ కుందేరి రామకృష్ణ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సిదేరి కర్రయ్య, గ్రామ పెద్ద సింగరాజు, వైస్సార్సీపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా కంఠక పాలన పై తిరుగు బావుటా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు ప్రజా సంఘాల నుండి తీవ్ర వ్యతిరేకత





**గాజువాక పెన్ పవర్ ,అక్టోబర్ 18** పారిశ్రామిక ప్రాంతం గాజువాక నియోజకవర్గం వై సి పి సమన్వయకర్త తిప్పల.దేవన్ రెడ్డి అధ్యక్షతన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ 67వ వార్డు,గౌరీ పరమేశ్వరుల గుడి దగ్గరనుండి పార్టీ శ్రేణులు ఘనంగా ప్రారంభించారు.

కార్యక్రమం లో ముఖ్య అతిధిగా గాజువాక నియోజకవర్గం పరిశీలకుడు మాజీ ఏం యల్ ఏ తైనాల విజయకుమార్ పాల్గొని సంతకాల సేకరణ పత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహమ్మద్.ఇబ్రన్,గుడివాడ లతీష్,పల్లా.చిన్నతల్లి,కొయ్య.భారతి, పూర్ణ,పల్లా.సురేష్ కుమార్,మంత్రి. శంకర్ నారాయణ,ధర్మాల.శ్రీను,బొడ్డు.గోవింద్, మద్దాల.అప్పారావు,సంధ్రనా నూకరాజు,శ్రీనివాసరావు, మార్థుపూడి పరదేశి,రాజన వెంకటరావు,గొందేశీ.మహేష్ రెడ్డి,.గౌష్,అచ్చయ్య నాయుడు,చిత్రాడ.రమణ,ఎన్నేటి.రమణ, రోజారాణి,కల్పనా,రామలక్ష్మి,ఈశ్వరి,ము నిషా భేగాం,సత్యవతి,ఉమా,అన్నపూర్ణ,సూర్య,ల క్ష్మి,కుమార్,హుసేన్ మరియు 67వ వార్డు నాయుకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

**జిల్లా రెవెన్యూ అధికారి కె. పద్మాలత**





**పాడేరు, పెన్ పవర్,అక్టోబర్ 18:** మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకుందామని జిల్లా రెవెన్యూ అధికారి కె. పద్మాలత అన్నారు.
స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో బాగంగా శనివారం ఉదయం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కలెక్టరెట్ కార్యాలయ ఆవరణలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పరిశుభ్రమైన గాలి అనే అంశంతో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. పద్మాలత పాల్గొన్నారు.
జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ గాలి స్వచ్ఛత కరువైతే, భవిష్యత్తులో మనం చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. పాలిథిన్ కవర్స్ వాడటం వల్ల కాలుష్యం ఎక్కువ అవుతుంది. దీనివల్ల మన చుట్టూ ఉన్న గాలి చెడిపోతుందిని, దయచేసి ఎవరూ కూడా ప్లాస్టిక్ కవర్స్‌ని వాడొద్దని హితవు పలికారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారుకారులతో మొక్కలు నాటి అందరూ కలసి పరిశుభ్రమైన గాలి కాపాడుకుందాం అని ప్రతిజ్ఞ చేశారు.
ఈ కార్యక్రమంలో కలెక్టరెట్ పరిపాలనా అధికారి కె . ప్రసాద్ , సూపరిడెంట్ డి . లక్ష్మయ్య , రెవిన్యూ సిబ్బంది మరియు వివిధ శాఖల అధికారులు సిబ్బంది ఉన్నారు.

## పాడేరు మండలంలో 300 ఆర్‌డీఎస్ కిట్‌ల పంపిణీ.

- **ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన**
- **జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఎస్.జె.వి రామ్మోహన్ రావు.**



**పాడేరు, పెన్ పవర్,అక్టోబర్ 18:** అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు మండలంలోని డి. గొందురు, రాములు పుట్టు గ్రామాల్లో రైతుల కోసం 300 ఆర్‌డీఎస్ (రబీ డ్ర్య సౌయింగ్) సీడ్ కిట్‌లను రైతు సాధికార సంస్థ (%=ఋూ%) పంపిణీ చేసింది. రైతు సాధికార సంస్థ గౌరవ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ (%ఖూవీ%) ఎస్.జె.వి రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ఆర్‌డీఎస్ విధానం ద్వారా భూమి ఆరోగ్యం మెరుగుపడుతుంది. అదేవిధంగా, ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించే పంటలు మనిషి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయ అన్నారు. ముఖ్యంగా, బహుళ పంటల సాగు (మల్టీ - క్రాపింగ్) యొక్క ఆవశ్యకతను వివరించారు. ఈ పద్ధతిని అనుసరిస్తే రైతులకు ఏడాది పొడవునా నిరంతర ఆదాయం లభిస్తుందన్నారు. అనంతరం డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ స్వయంగా రైతులకు ఆర్‌డీఎస్ కిట్‌లను అందజేశారు.
ఈ కార్యక్రమంలో స్థానిక రైతు సమాఖ్య సభ్యులు, వి.ఓ. (విలేజ్ ఆర్గనైజేషన్) ప్రతినిధులు, ట్రాన్స్‌ఫర్మేషన్ ఎన్‌ఎఫ్‌ఏ (%చీఖీూ%) కె. బాబాజీ మరియు రైతు సాధికార సంస్థ - ఏపీసీఎన్‌ఎఫ్ (%=ఋూ-ూూజచీఖీ%) సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హుకుంపేటలో స్వర్ణాంధ్ర -స్వచ్ఛఆంధ్ర ర్యాలీ

- **ముఖ్య అతిథి గా బాకురు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు**



పెన్ పవర్ హుకుంపేట **అక్టోబర్ 18** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయం నుండి మెయిన్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు ఇందులో భాగంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర గురించి బాకూరు వెంకటరమణరాజు మాట్లాడుతూ అనేక విషయాలను తెలియ జేశారు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో మొక్కలు నాటే కార్యక్రమం పరిసరాల పరిశుభ్రత వంటి కార్యక్రమాలు నిర్వహించారు దీన్ని ఉద్దేశించి గ్రామంలో ఉన్న ప్రజలకు పలు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహిస్తూ. పరిసరాలు పరిశుభ్రత మరియు పర్యావరణభద్రత,
ఒకటే మాట పరిశుభ్రత బాట, ఇంటింట మురుగుదొడ్డి ఊరంతా ఆరోగ్యం, అంటూ నినాదాలు చేస్తూ స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కాపాడుదాం అని అన్నారు అలాగే టెర్రస్ గార్డెన్, కిచెన్ గార్డెన్,పెంచుకునే విధంగా ఉండాలి అని అన్నారు అలాగే గ్రామాల్లో మన చుట్టూ ఉన్న ఉన్న మంచినీటి కొళాయిలు వాటర్ ట్యాంకర్ క్లీనింగ్,క్లోరినేషన్, చేసుకోవాలని తెలియజేసారు ఇందులో భాగంగా టిడిపి నాయకులు హుకుంపేట ఎంపీటీసీ కొమ్మ రమ సర్పంచ్ పలాసి శశిభూషణంనాయుడు, సర్పంచ్ తామర్ల సత్యనారాయణ,ఏఎంసి డైరెక్టర్ ఏడే చిట్టిబాబు, టీడీపీ అధికార ప్రతినిధి పట్టే బోయిని.శంకర్ నాయుడు,హుకుంపేట వార్డు మెంబర్ దలై లక్ష్మణ్, ఏ ఓ సన్యాసిరావు, డిప్యూటీ డిఇఓ, సోమేలి చెల్లయ్య, ఎం ఈ ఓ, కొడా ఈశ్వరరావు,ఎమ్మార్వో శ్రీనివాస రావు,సచివాలయం సిబ్బంది, వెల్ఫేర్ అసిస్టెంట్ చెట్టి భారతి ఆశ వర్కర్లు అంగన్వాడి సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం.





**గుమ్మలక్ష్మీపురం అక్టోబర్ 18.పెన్ పవర్.**మండలంలో గల రేగిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది అలాగే సచివాలయం.స్కూలు సిబ్బందితో కలిసి స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పంచాయతీ సెక్రెటరీ రామకృష్ణ(స్వామి) మాట్లాడుతూ.స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం అనేది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి ఈ కార్యక్రమం దీని ముఖ్య ఉద్దేశం రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని పొల్యూషన్ బారిన పడకుండా ఉండాలని పట్టణ, పంచాయతీలో గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని కాలుష్యాన్ని నివారిస్తూ ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా ఉండాలనేదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు.ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్లాస్టిక్ కవర్స్ ప్లాస్టిక్ బాటిల్ గాజు సీసాలు వంటి చెత్తను చుట్టుపక్కల పారబోయొద్దని మన పరిసర ప్రాంతాలు ఎప్పటికప్పుడు శుభ్రపరుచుకోవాలని అప్పుడే మనము ఆరోగ్యంగా ఉంటామని ఆయన సూచించారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి గ్రామం చుట్టూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి.పిహెచ్సి సిబ్బంది.పాఠశాల సిబ్బంది ప్రధానోపాధ్యాయులు.స్వాతి.సచివాలయం సిబ్బంది, ఉపాధి హామీ సిబంది మరియు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ.

- ప్రభుత్వ విప్.తోయక జగదీశ్వరి.





**గుమ్మలక్ష్మీపురం అక్టోబర్ 18 పెన్ పవర్.**

గుమ్మలక్ష్మీపురం మండలం రెల్ల గ్రామంలో శనివారం నాడు నూతన అంగన్వాడి భవన నిర్మాణం కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ %డ% కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి భూమి పూజ చేశారు.తొందరగా పనులు ప్రారంభించి అంగన్వాడి భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. అనంతరం స్థానిక పాఠశాలను సందర్శించి,పిల్లలతో మాట్లాడి.స్థానిక ప్రజలకు జీఎస్టీ తగ్గింపు వలన ఒక్కొక్క కుటుంబానికి 15000 వరకు ఆదా అవుతుందని,జిఎస్టి సంస్కరణాలను తెలియజేస్తూ,వాటిపై అవగాహన కల్పిస్తూ వివరించారు.అలాగే అంతర్జాతీయ బాలిక దినోత్సవం(అక్టోబర్ 11) సందర్భంగా నిర్వహించిన డ్రాయింగ్,ఎస్సే రైటింగ్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి కనకదుర్గ,సిడిపిఓ విజయ గౌరి,రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు కద్రక మల్లేశ్వరరావు,టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్,బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కద్రక అప్పలస్వామి,నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు మండంగి భూషణ్ రావు,బిజెపి జనరల్ సెక్రెటరీ నిమ్మక భాస్కరరావు,స్థానిక సర్పంచ్ మండంగి శంకర్రావు,దుమ్మంగి సర్పంచ్ పాలక క్రాంతి కుమార్,మాజీ కన్వీనర్ పాడి సుదర్శన్ రావు,ఎంపీడీవో శ్రీనివాసరావు,డిఈ శ్రీనివాస్,కూటమి నాయకులు.కార్యకర్తలు ఐసిడిఎస్,సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి.





స్పెషల్ ఆఫీసర్.తోట కనకదుర్గ.

**గుమ్మ లక్ష్మీపురం అక్టోబర్ 18. పెన్ పవర్.** మండలంలో గల భద్రగిరి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి కనకదుర్గ ఆధ్వర్యంలలో పిటిజి బాలికల పాఠశాలల్లో అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గుమ్మలక్ష్మీపురం స్పెషల్ ఆఫీసర్ తోట కనకదుర్గ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. అంతర్జాతీయ బాలికల దినోత్సవం లో ప్రస్తుత సమాజంలో బాలికలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని,బాలురుతో సమానంగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలియజేస్తూ వారి యొక్క హక్కులను కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదని అలాగే బాల్య వివాహాలు,గుడ్ టచ్ మరియు బేడ్ టచ్,చైల్డ్ లేబార్,చైల్డ్ ట్రాఫింగ్,పోక్సో చట్టాలపై వివరిస్తూ మీపై ఉన్న చట్టాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 1098 కు తక్షణమే ఫోన్ చేయాలని ఆమె సూచించారు.అనంతరం అంతర్జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ముందుగా నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలైన వారికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రాజెక్ట్ డైరెక్టర్ చేతుల మీదగా బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమనికి భద్రగిరి ప్రాజెక్టు చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ విజయ గౌరీ.పిటిజి స్కూల్ ప్రిన్సిపాల్ ఐసిడిఎస్ సూపర్వైజర్స్ మరియు ఉపాధ్యాయులు

## గ్రామ సభలో వివరించిన నిధులపై తప్పుడు ప్రచారం తగదు



సంకాడ పంచాయతీ సర్పంచ్ దేశగిరి నాగులమ్మ

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,అక్టోబర్ 18:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని సంకాడ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై వస్తున్న ఆరోపణలు పూర్తిగా అసత్యమని సర్పంచ్ దేశగిరి నాగులమ్మ ఖండించారు. గ్రామ సభలో పంచాయతీ నిధుల ఖర్చుల వివరాలను స్పష్టంగా ప్రజలకు, కూటమి నాయకులకు, అధికారులకు వివరించామని ఆమె తెలిపారు."గ్రామ సభలో అన్ని లెక్కలు బహిరంగంగా వివరించాం. ఆ సమయంలో ఎలాంటి అభ్యంతరాలు లేవు. ఇప్పుడు అవాస్తవ ఆరోపణలు చేయడం సమంజసం కాదు," అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తప్పుడు ప్రచారాలతో ప్రజల విశ్వాసాన్ని పొందలేరని, వాస్తవాలు తెలుసుకొని బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని ఆమె కొంతమంది యువ నాయకులకు హితవు పలికారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ నాయకులు, గ్రామ పెద్దలు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత మన అందరి బాధ్యత

స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం




**గాజువాక :పెన్ పవర్ ,అక్టోబర్ 18** పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత మనందరిని టిడిపి రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం అన్నారు. ఈ సందర్భంగా గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధి అప్పికొండలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రా అనే కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించిన ఓ మంచి కార్యక్రమం అని సంపన్నమైన, ఆరోగ్యకరమైన మరియు సంతోషకరమైన రాష్ట్రంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా పెట్టుకున్న విస్తృత ప్రణాళిక. స్వచ్ఛ ఆంధ్ర అనేది పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ మరియు పర్యావరణ పరిరక్షణపై దృష్టి సారించే కార్యక్రమం అని, దీని కింద ప్రతి నెలా మూడవ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవం" నిర్వహిస్తారు అని అన్నారు. అనంతరం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ ప్రతి ఒక్కరితో చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు సాగి విజయరామరాజు, బిజెపి జిల్లా కార్యదర్శి లక్కరాజు సోమరాజు, కనక సత్యం, విశ్వేశ్వరరావు , సుందర్ సునీల్, సన్యాసిరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ అప్పారావు, మలేరియా డిపార్ట్మెంట్ సూపర్వైజర్ నరేష్, సచివాలయం సిబ్బంది, మలేరియా డిపార్ట్మెంట్ సిబ్బంది, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలి.

విద్యార్థి కుటుంబాలను పరామర్శించిన.ఆదివాసీ జెఏసి నాయకులు.



**గుమ్మలక్ష్మీపురం అక్టోబర్ 18. పెన్ పవర్.**మన్యం జిల్లా మక్కువ మండలం ఎర్ర సామంత వలస గిరిజన ఆశ్రమ పాఠశాలలో 6.వ తరగతి చదువుతున్న తాడంగి చిన్నారి( మూలవలస) 15 వ తేదీన సాలూరు మండలం మామిడిపల్లి బాలికల పాఠశాలలో 7 వ తరగతి చదువుతున్న తాడంగి పల్లవి( కృపవలస) 11 వ తేదీన అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకుని గురువారం వారి స్వగ్రామాలకు వెళ్లి వారి కుటుంబాలకు పరామర్శించి వారికి ఓదార్చి ధైర్యం చెప్పారు.అనంతరం జెఏసి నాయకులు,ఆరిక చంద్రశేఖర్,పల్లా సురేష్, ఇంటి కుప్పల రామకృష్ణ,దుక్కా సీతారాం లు మాట్లాడుతూ మృతి చెందిన విద్యార్థి కుటుంబాలు ప్రభుత్వామే ఆదుకోవాలని తక్షణమే ఆశ్రమ పాఠశాలల్లో ఏ.ఎన్.యమ్ లను నియమించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

## జానపదకళలు అకాడమీ చైర్మన్ తో జనసేన కోర్ కమిటీ భేటీ



**కొయ్యూరు. పెన్ పవర్ అక్టోబర్18** :శనివారం పాడేరు జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ ఇంచార్జ్,రాష్ట్ర జానపద కళలు, సృజనాత్మక అకాడమి చైర్మన్ డా. గంగులయ్యతో మండల జనసేన కోరు కమిటీ సభ్యులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా రానున్న స్థానికసంస్థలు, పంచాయితీ ఎన్నికలకు సంబంధించి పోటీ పడుతున్న పార్టీ అభ్యర్థుల ఎంపిక, స్థానికంగా రాజకీయ సమీకరణాలు పరిశీలించి తుది నివేదిక తనకు అందించాలని, అలాగే పోటీ చేసే అభ్యర్థులు ఖచ్చితంగా క్రియాశీలక సభ్యత్వం పొంది ఉండాలని చైర్మన్ డా. గంగులయ్య మండల కోర్ కమిటీ నేతలకు సూచించారు.అలాగే ఈ నెల 28 నుండి పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం కూడా ప్రారంభం కానున్నదని తెలిపారు.

మండల కోర్ కమిటీ నాయకులు మాట్లాడుతూ-ఖచ్చితంగా మండలం లో స్థానిక ఎన్నికలకు వేగంగా పార్టీ అభ్యర్థులను గెలుపు గుర్రాలను బరిలో దించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తామని తుది నివేదిక అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గూడెం లక్ష్మణ్, గౌరవ అధ్యక్షులు సాగిన బుజ్జి బాబు, మండల ప్రధాన కార్యదర్శి గూడెపు శేషుబాబు, మండల ఉపాధ్యక్షుడు పొట్టిక రాంప్రసాద్, నేతలు కొర్రారాజబాబు, తుర్రే సంజీవ్, కూడాదేవుడు , సుమర్ల రవణమూర్తి, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## నెహ్రూ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రుడా చైర్మన్ బొడ్డు..



**కోరుకొండ, పెన్ పవర్, అక్టోబర్ 18:** జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు రాజనగరం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి జగ్గంపేటలో నెహ్రూ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు నెహ్రూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తనకాల నాగేశ్వరరావు, సొసైటీ చైర్మన్ కంటే కేశ్వర రావు, గంగిశెట్టి చంటిబాబు,శ్రీరంగపట్నం చైర్మన్ అడపా వీరబాబు, మాత ప్రభు, మాత సీతారాముడు, సొడసాని త్రిమూర్తులు, రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు మరియు కాలువలు మంజూరు చేయండి...!

- అరకు ఎమ్మెల్యే రేగం మాత్యలింగం దృష్టిలో కి హుకుంపేట పంచాయతీ డీ చింతల వీధి గ్రామం సమస్యల
- వినతి పత్రం అంధిచిన. హుకుంపేట పంచాయతీ సర్పంచ్ సమ్మెడ వెంకట పూర్ణిమ మరియు పంచాయతీ అధ్యక్షులు వండాలి నాగేశ్వరరావు
- సమస్యల విషయంలో సానుకూలంగా స్పందించిన అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం.



**పెన్ పవర్ హుకుంపేట అక్టోబర్ 18** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం హుకుంపేట పంచాయతీ లోగల డి చింతల వీధి గ్రామంలో. సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ కాలువలు మరియు మంచినీటి సమస్యలపై అరకు ఎమ్మెల్యే రేగం మత్య లింగం దృష్టికి పంచాయతీ సర్పంచ్ సమ్మెడ వెంకట పూర్ణిమ మరియు పంచాయతీ అధ్యక్షులు వండాలి నాగేశ్వరరావు వినతిపత్రం రూపంలో అరుకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో అందించారు మరియు పలు విషయాలపై చర్చించారు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే నిధులు ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ వెంకటపూర్ణిమ మరియు పంచాయతీ అధ్యక్షులు వండాలి నాగేశ్వరరావు మరియు గ్రామ పెద్దలు జి విగ్నేష్ మరియు డీ చింతలవిధి గ్రామస్తులు పాల్గొన్నారు

# విశాఖను కార్పొరేట్ బలి వేదిగా మార్చే హక్కు ఎవరికీ లేదు



- వాసుపల్లి గణేష్ కుమార్
- విశాఖ ప్రజలను మోసం చేస్తూ నేల-నీరు-ప్రకృతిని నాశనం చేస్తే చూస్తూ ఊరుకోం
- పిల్లలకు ఉద్యోగాలు వస్తాయంటే ప్రాణాలనైనా అర్పిస్తాం
- చంద్రబాబులోకేష్ మాటలు అబద్ధాల మేళం

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 18** :ప్రశాంతమైన విశాఖను కార్పొరేట్ లాభాల కోసం బలి వేదిగా మార్చే హక్కు చంద్రబాబుకి ఎవరు ఇచ్చారు?" అని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దక్షిణ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసీలమెట్టలో పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విశాఖలో ప్రతిపాదిత గూగుల్ ఏఐ డేటా సెంటర్ పర్యావరణానికి, ప్రజల జీవన విధానానికి ప్రమాదమని తీవ్రంగా విమర్శించారు. పశ్చిమ దేశాలు తిరస్కరించిన ఈ ప్రాజెక్టును చంద్రబాబు ఇక్కడికి తేవడం ప్రజల భవిష్యత్తుతో చెలగాటమాడటమే" అన్నారు. రోజుకు 2500 మెగావాట్ల విద్యుత్తు, ఐదు టీఎం సీల నీరు అవసరమయ్యే ఈ సెంటర్ వల్ల విశాఖ వనరులు పూర్తిగా క్షీణిస్తాయని హెచ్చరించారు. రు.1.8 లక్షల ఉద్యోగాలు వస్తాయని లోకేష్ చెప్పడం పచ్చి అబద్ధం. గూగుల్ ప్రతినిధి సుందర్ పిచాయ్ ద్వారా ఈ విషయాన్ని ధృవీకరించగలరా, అని వాసుపల్లి సూటిగా ప్రశ్నించారు. "జగన్ హయాంలో పారదర్శకంగా 23 వేల ఉద్యోగాలు భర్తీ చేయబడ్డాయి. కానీ చంద్రబాబు పాలనలో ఉద్యోగాల పేరుతో నాటకం మాత్రమే జరుగుతుంది అన్నారు.

డేటా సెంటర్‌లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు ఉండవని, టెక్నికల్ సమస్యలు వచ్చినా ఇతర ప్రాంతాల సిబ్బందితోనే పరిష్కరించుకుంటారని వివరించారు. ఉద్యోగాల పేరిట 22 వేల కోట్ల సబ్సిడీలు ఇవ్వడం హాస్యాస్పదం" అని అన్నారు. విశాఖను నాశనం చేసే అభివృద్ధిని మేము వ్యతిరేకిస్తున్నాం, కానీ ప్రజలకు మేలు చేసే అభివృద్ధికి మేము అడ్డం కాదు" అని స్పష్టం చేశారు. ఏడాదికి 50 కోట్ల కేజీల కార్బన్ డయాక్సైడ్ విడుదల జరిగే ఈ సెంటర్ వల్ల విశాఖ వాతావరణం ప్రమాదంలో పడుతుందని, దానిని తట్టుకోడానికి కనీసం 60 లక్షల చెట్లు అవసరమని తెలిపారు.

10 లక్షల కుటుంబాలు కాల్చే విద్యుత్తును ఒక్క డేటా సెంటర్ కోసం వృథా చేస్తూ, రాయితీలు, జీఎస్టీ మినహాయింపులు ఇస్తూ విశాఖను త్యాగం చేయడం అంగీకారయోగ్యం కాదు అంటూ వాసుపల్లి మండిపడ్డారు.

ఈ సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్, మాజీ కార్పొరేటర్ పచ్చిరపల్లి రాము, ఆర్టీఐ విభాగం నేతలు అరుగుల రాజు, దస్మాంతుల చిన్ని, ఈతలపాక విజయ్, వార్డు అధ్యక్షులు సర్వేశ్వరరెడ్డి, మాణిక్యాలరావు, గంగళ్ల రాంరాజు, గురజాపు రవి, ముజీబ్ ఖాన్, మహిళా విభాగ అధ్యక్షురాలు వాసుపల్లి బంగారమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను వేధించిన,మద్యం మత్తులో గొడవకు దిగిన వారిపై కఠిన చర్యలు...

- ఎస్సై వై.తారకేశ్వరరావు



**నాతవరం పెన్ పవర్ (అక్టోబర్ 18):** తల్లిదండ్రులను వేధించే వారిని,మద్యం మత్తులో గొడవలకు దిగిన వారిపై పోలీస్ శాఖ కఠినంగా, న్యాయపరమైన చర్యలు తీసుకుంటుందని ఎస్సై వై తారకేశ్వరరావు అన్నారు. శనివారం మండలంలో గల చెర్లోపాలెం గ్రామానికి చెందిన పెద్దపూడి రవికుమార్ (27) మద్యం మత్తులో తన కుటుంబ ఆస్తి విషయమై గొడవపడి తన తల్లిదండ్రులు, తాతని చేతిలోనే కర్ర తీసుకొని దాడి జరిగిన సంఘటనలో ముద్దాయిని అరెస్టు చేసారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ముద్దాయి తల్లిదండ్రులను,తాతగారిని గాయపరిచిన ఘటనలో వారి చేతులకు మరియు తలకు తీవ్ర గాయాలు కావడంతో వారిని ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారని, దాడికి పాల్పడిన ముద్దాయి పెద్దపూడి రవికుమార్ను బిఎన్ఎస్ చట్టంలోని సెక్షన్ 118 (2),118(1),79 ప్రకారం అరెస్టు చేసి నర్సీపట్నం ఎజెఎఫ్ సీఎం కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్ విధించడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా వృద్ధులను వదిలేయడం లేదా నిర్లక్ష్యం చేయడం,తల్లిదండ్రులను లేదా రుద్ద పౌరులను ఇచ్ఛాపూర్వకంగా వదిలేయడం లేదా సవరక్షణ ఇవ్వకపోవడం నేరం అవుతుందని దీనికి గరిష్టంగా మూడు నెలలు వరకు జైలు శిక్ష లేదా ఐదు వేల రూపాయల వరకు జరిమానా లేదా రెండు విధించవచ్చునని అన్నారు. ఇకపై పోలీస్ స్టేషన్కు వృద్ధులను నిర్లక్ష్యం చేసి దాడులు చేసిన అన్యాయం జరిగిందని వస్తే పిల్లలపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలియజేశారు.

# ఐదు లక్షలతో సిసి రోడ్లకు భూమి పూజ



**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ 18 :** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పంచాయతీల అభివృద్ధికి రాజేంద్రపాలెం లో శ్రీకారం చుట్టారు. శనివారం మండలంలోని రాజేంద్రపాలెంలో ఐదు లక్షల నిధులతో ఎం. వి. వి.ప్రసాద్ సిసి రోడ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వంలో అనేక సంక్షేమ, అభివృద్ధికార్యక్రమాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ, సర్పంచ్ పీట సింహాచలం, కాకర చిన్నారావు, వాస రాము, బి రాము, వైసీపీ నేత గోకిరి చిన్నారావు,సచివాలయ సిబ్బంది, పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు

# దేవరాపల్లి గుణాలంక గ్రామానికి రోడ్డు మంజూరు చేయాలని విజ్ఞప్తి

తెదేపా మండల మాజీ కార్యదర్శి మామిడి నాగేంద్ర



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,అక్టోబర్ 18:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని దేవరాపల్లి పంచాయతీ పరిధిలోని గుణాలంక గ్రామానికి రోడ్డు లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలంటూ గ్రామస్తులు పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి గిడ్డి ఈశ్వరికి విన్నప పత్రం అందజేశారు. గుణాలంక గ్రామ ప్రజల తరపున ఈ విన్నప పత్రాన్ని తెదేపా మండల మాజీ జనరల్ కార్యదర్శి మామిడి నాగేంద్ర గ్రామస్తులతో కలిసి గిడ్డి ఈశ్వరికి అందజేశారు. ప్రజల సమస్యలను వివరించి, వీటి పరిష్కారంలో చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గుణాలంక గ్రామానికి చెందిన సంతోష్ కుమార్, సిరిబల రామకృష్ణ, పిప్పాడా లోకేష్, సిరిబాల కృష్ణ, గ్రామ పెద్దలు ఇతరులు పాల్గొన్నారు.

# స్వదేశీ వస్తువును కొందాం మన దేశం ఆర్థిక శక్తిని పెంచుకుందాం..!

సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో టిడిపి అరకు ఇంచార్జ్, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర






**పెన్ పవర్ హుకుంపేట అక్టోబర్ 18** : స్వదేశీ వస్తువుల కొనుగోలుతోనే మన ఆర్థిక శక్తి పెరుగుతుందని తెలుగుదేశం పార్టీ అరకు ఇన్చార్జ్, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర అన్నారు. భారత్ లో తయారయ్యే వస్తువులనే కొందామని మన ఆర్థిక శక్తిని పెంపొందించుకుందామని ఆయన పిలుపునిచ్చారు. పాడేరు లోని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టరేట్లోని శనివారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణలు తీసుకొచ్చిన నేపద్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దొన్ను దొర మాట్లాడుతూ స్వదేశీ వస్తువుల వినియోగం పెంచాలన్న దృక్పథంతోనే జీఎస్టీలో సంస్కరణ తీసుకొచ్చిందన్నారు. జిఎస్టి సంస్కరణలపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని చెప్పారు. గతంలో రకరకాల స్లాబుల్లో ఉన్న జిఎస్టిని కేవలం రెండు స్లాబల కిందకి ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిందనే విషయాన్ని ప్రజలందరికీ వివరించాలన్నారు. ముఖ్యంగా నిత్యావసర వస్తువులు, మెడిసిన్ పై జీఎస్టీలో తీసుకొచ్చిన మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రపంచ దేశాలు తయారు చేసే వస్తువుల వినియోగించడం ద్వారా వారికి ఆదాయాలు పెరిగే అవకాశాలున్నాయి తప్ప భారతదేశానికి ఎటువంటి ఉపయోగం లేదన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ భారతదేశంలో తయారయ్యే వస్తువులను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ జానపద కళలు, సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరు గంగాలయ్య తెలుగుదేశం పార్టీ పాడేరు ఇంచార్జ్ శ్రీమతి గిడ్డి ఈశ్వరి, ఐటీడీఏ పీవో శ్రీ పూజ , అసిస్టెంట్ కలెక్టర్ నాగసాహితి తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ రికార్డుల డిజిటలీకరణతో పారదర్శకతకు నాంది




వక్ఫ్ బోర్డు ప్రధాన కార్యదర్శి షేక్ మహ్మద్ అలీ

**విశాఖపట్నం,పెన్ పవర్, అక్టోబర్ 18:**వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, ఆదాయ నిర్వహణలో పారదర్శకత సాధనకు రికార్డుల డిజిటలీకరణ ఎంతో అవసరమని ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు ప్రధాన కార్యదర్శి (సి ఈవో) జనాబ్ షేక్ మహ్మద్ అలీ తెలిపారు. శనివారం అక్కయ్యపాలెం మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన దిశానిర్దేశ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్. మహ్మద్ ఫరూక్ ఆదేశాల మేరకు, ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన వక్ఫ్ నిర్వాహకులు మరియు ముతవల్లీలకు వక్ఫ్ రికార్డుల డిజిటలీకరణపై అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యం వక్ఫ్ రికార్డుల సంరక్షణ, ఆదాయ వినియోగంలో పారదర్శకతతో పాటు మిగులు ఆదాయాన్ని ముస్లిం సమాజ సంక్షేమానికి వినియోగించే విధానంపై ముతవల్లీలకు దిశానిర్దేశం చేయడం అని చెప్పారు. ఆన్‌లైన్ వక్ఫ్ ఆస్తుల వివరాలను నమోదు చేసే సమయంలో జిల్లా రెవెన్యూ అధికారి మరియు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి సహాయం తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు. అదేవిధంగా, మిగులు ఆదాయాన్ని పేద మరియు వితంతు ముస్లిం మహిళల అభ్యున్నతికి వినియోగించాలనే నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.

ఈ నిధులతో ఖాలిమే హున్నర్పేరుతో సాంప్రదాయ నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. విశాఖలోని దర్గా హజరత్ ఇషాక్ అలీ మదినీ సమీపంలోని భవనంలో ఈ శిక్షణ నిర్వహించబడుతుందని, శిక్షణ పొందిన మహిళలకు కుట్టు యంత్రాలు మరియు ధ్రువపత్రాలు అందజేసి స్వావలంబన సాధించేలా చేయనున్నామని వివరించారు.

ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు సభ్యులు డాక్టర్ రఫియా, ముకర్రం ముజీబీ, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# అనధికార మద్యం వ్యాప్తి నిరోధానికి అవగాహన సదస్సు




**పెందుర్తి, పెన్ పవర్, అక్టోబర్ 18 :** అనధికార మద్యం దుకాణాలు (బెల్టు షాపులు) నిర్వహణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు పెందుర్తి ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సరోజి దేవి ఆదేశాల మేరకు ఎస్సై జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు పెందుర్తి, లక్ష్మీపురం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, "అనధికార మద్యం విక్రయం కేవలం చట్టవిరుద్ధమే కాకుండా, సామాజికంగా కూడా దుష్పరిణామాలకు దారితీస్తుంది. ఇది కుటుంబాల నాశనానికి, ఆరోగ్య సమస్యలకు కారణమవుతుంది. ప్రజలు ఇలాంటి కార్యకలాపాలకు తోడ్పడకుండా, వాటిని అడ్డుకోవడంలో భాగస్వాములు కావాలని చెప్పారు. అలానే, మద్యం వల్ల కలిగే ఆరోగ్య నష్టం, నేర స్థాయి పెరుగుదల, కుటుంబాల్లో కలిగే విభేదాలు వంటి అంశాలపై ప్రజలకు వివరంగా అవగాహన కల్పించారు. గ్రామస్థులు, యువత, మహిళలు సదస్సులో చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొంతమంది గ్రామస్థులు తమ అనుభవాలు పంచుకుంటూ, అనధికార మద్యం వ్యాపారాన్ని నివారించడానికి తాము కూడా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఎక్సైజ్ శాఖ ఈ కార్యక్రమాన్ని గ్రామా గ్రామానీ విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు.

# బోగస్ కుల ధ్రువపత్రాల చలామణిపై రెవిన్యూ అధికారుల విచారణ






**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, అక్టోబర్ 18**: అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని రింతాడ పంచాయతీ పరిధిలోని రింతాడ గ్రామంలో బోగస్ ఎస్టీ ధృవపత్రాలతో చలామణి జరుగుతున్నట్లు ఆరోపణలు వెలువడుతున్నాయి. సంచార జాతికి చెందిన తోలు బొమ్మలు ఆడించుకునే వ్యక్తులు "జర్త" మరియు "చెదల" అనే ఇంటి పేర్లతో ఎస్టీ నూకదొర తెగ కింద కుల ధ్రువపత్రాలు పొందినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై పత్రికలలో కథనాలు వెలువడటంతో పాటు జిల్లా కలెక్టర్‌కు స్థానికులు ఫిర్యాదులు చేయడంతో శనివారం మండల రెవిన్యూ అధికారులు గ్రామానికి వచ్చి విచారణ చేపట్టారు. విచారణలో సంబంధిత వ్యక్తులు నూకదొర తెగకు సంబంధించిన మౌలిక లక్షణాలు లేకుండా తప్పుడు ధృవపత్రాలు పొందినట్లు అధికారులు గుర్తించారు. వీరికి నూక దొర గిరిజన లక్షణాలు లేవని. వీరికి ప్రత్యేకమైన భాష ఒకటి ఉందని" విచారణలో అధికారులు పేర్కొన్నారు. "ఏడు రోజుల లోపు సరైన కుల ధృవపత్రాలు సమర్పించి ఆధారాలు చూపాలి. లేనిపక్షంలో ఈ తప్పుడు ధృవపత్రాలపై జిల్లా కలెక్టర్‌కి పూర్తి స్థాయి నివేదిక పంపిస్తాం," అని రెవిన్యూ అధికారులు ఆర్ఐ బాలమజ్జి, విఆర్ఓ కృష్ణారావు తెలిపారు. ఈ విచారణ కార్యక్రమంలో సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి, ఉప సర్పంచ్ మడపల సోమేశ్, సచివాలయ సిబ్బంది, నూకదొర కులస్తులు, గిరిజన జేఏసీ, మండల పీసా కమిటీ సభ్యులు మాదిరి చంటిబాబు, లకె రామచంద్రుడు, పంచాయతీ పీసా కమిటీ సభ్యులు కోటిబాబు, గణేష్, రాజేష్ కుమార్, మల్లేష్, భారత్ ఆదివాసి పార్టీ స్టేట్ ప్రెసిడెంట్ మొట్టడం రాజబాబు, గ్రామ పెద్దలు సాగిన నడిపి పడాల్, వెంకటేశ్వర్లు, సంజీవరావు, వెంకటరావు, లక్ష్మణరావు, చిన్నారావు, సత్తిబాబు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## దొండపర్తి జీవీఎంసీ ప్రైమరీ స్కూల్‌కి నూతన రూపు

- 18 లక్షలతో ఆధునీకరణ, ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 18 :** దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ శనివారం 27వ వార్డులోని సీబీఎం దొండపర్తి జీవీఎంసీ ప్రైమరీ స్కూల్‌కి నూతన భవనాన్ని ప్రారంభించారు. రూ.18 లక్షల వ్య యంతో ఆధునిక సదుపాయాలతో పునర్ని ర్మించిన ఈ భవనం విద్యార్థుల కోసం మరింత అనుకూల వాతావరణాన్ని కల్పించనుంది.

కొన్ని నెలల క్రితం పర్యటన సందర్భంగా పాత భవనం దుస్థితిని గమనించిన ఎమ్మెల్యే వెంటనే పునరుద్ధరణకు ఆదేశాలు ఇచ్చారు. స్థానిక కార్పొరేటర్ గొలగాని వీరారావు బుజ్జి పర్యవే క్షణలో ఈ పనులు పూర్తయ్యాయి. ప్రారంభో త్సవ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, 27వ వార్డులో రహదారులు, డ్రైనేజీ, విద్య వంటి రంగాల్లో అభివృద్ధి కొనసాగుతోంది. ప్రజలు సూచించిన సమస్యలను త్వరితగతిన పరిష్క రిస్తాం అని తెలిపారు. ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోం దని అన్నారు.

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు శ్రీ ప్రకాశ్ రెడ్డి, గుండు సురేష్ బాబు చంటి, సత్యనా రాయణ రెడ్డి, మహేష్ రెడ్డి, శివ, సతీష్, రాజేష్, లలిత, పెదరాజు, ఆనంద్, జోనల్ కమిషనర్ శివప్రసాద్, ఎంఈఓ రామారావు, బాలామణి, హెచ్‌ఎం నిర్మల, స్కూల్ కమిటీ చైర్మన్ రాము లమ్మ, టీచర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

## సువ్వాపల్లి రహదారికి 4.40 కోట్ల మంజూరు

- మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి శంకుస్థాపన





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ అక్టోబర్ 18:** అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం గాలికొండ పంచాయతీ పరిధిలోని సప్పర్ల నుంచి సువ్వాపల్లి వరకు రూ.4.40 కోట్ల అంచనా వ్యయంతో రహదారి నిర్మాణం జరగనున్నది. ఈ పనికి సంబంధించి శనివారం మాజీ ఎమ్మెల్యే, తెదేపా ఇంచార్జి గిడ్డి ఈశ్వరి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ, జీకే వీధి మండలంలో మారుమూల గ్రామాల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులను విడుదల చేస్తోందని తెలిపారు. సప్పర్ల నుండి సువ్వాపల్లి వరకు నాలుగు కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి ప్రభుత్వం 4.40 కోట్ల రూపాయలను కేటాయించినట్టు తెలిపారు ఈ కార్యక్రమం కింద డోలీ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేక దృష్టి సారించి నిత్యావసరాలతో పాటు సంక్షేమ కార్యక్రమాలను కూడా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. తల్లులకు వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాతలకు ఆసరా పథకం, పెంచిన ఫినాన్సులు వంటి అనేక సంక్షేమ పథకాలతో ప్రజల ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అంతేకాక, విశాఖ జిల్లాలో గూగుల్ సెంటర్‌ను తీసుకువచ్చి అనేక మందికి ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు గిడ్డి ఈశ్వరి తెలిపారు. సమీప కాలంలో డీఎస్సీ కార్యక్రమంలో గిరిజనులకు ఉద్యోగాలు కల్పించడం, జీవో నం.3కు ప్రత్యామ్నాయంగా కొత్త జీవో తీసుకొచ్చేందుకు న్యాయ నిపుణులతో చర్చలు జరుగుతున్నట్లు తెలియజేశారు. శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, వైస్ ఎంపీపీ ఆనంద్, జీకే వీధి ఎంపీటీసీ పసుపులేటి నాగమణి, మాజీ జెడ్పీటీసీ నళిని, టిడిపి మండల అధ్యక్షులు పి.కొండలరావు, బిజెపి మండల అధ్యక్షుడు కాకూర్ శేఖర్, జనసేన మండల కార్యకర్తలు బత్తుల సిద్ధార్థ్, పండ్ల రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ పోతురాజు గోవింద్, నాయకులు కృష్ణ, వెంకటేష్, చిన్నారావు, నాగబాబు, ఎం శరబన్న దొర తదితరులు పాల్గొన్నారు.

# సింహాచలం దేవస్థానంలో "స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం





### ప్రతిజ్ఞా కార్యక్రమం - పరిశుభ్రతకు ప్రజా చైతన్యం

**సింహాచలం, పెన్ పవర్, అక్టోబర్ 18 :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన "స్వచ్ఛ ఆంధ్ర" పథకంలో భాగంగా, సింహాచల దేవస్థానం అధికారులు ప్రతిష్ఠాత్మకంగా శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం కేవలం శానిటేషన్ పరంగా కాకుండా, ఆధ్యాత్మిక ప్రదేశాల్లో పరిశుభ్రత పట్ల నిబద్ధత, భక్తుల భద్రత, ప్రకృతిని పరిరక్షించే సంకల్పానికి మారుపేరుగా నిలిచింది. ఈ కార్యక్రమాన్ని ఆలయ కార్యనిర్వాహణాధికారి వేంద్ర త్రినాధరావు ఆదేశాల మేరకు నిర్వహించగా, నేరుగా అధికారులు డిప్యూటీ ఈఓ సింగం రాధా, సహాయ కార్యనిర్వాహణాధికారి: కె. తిరుమలేశ్వరరావు, శానిటేషన్ ఏఈఓ పంతం శ్రీనివాస్, పర్యవేక్షణాధికారి కంచి మూర్తి, సానిటరీ సూపర్వైజర్ త్రిమూర్తులు, జీవీఎస్‌కే ప్రసాదు, వెంకటేశ్వరరావు, సత్యవాణి, పీఆర్‌ఓ నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ అధికారి బృందం కింది ప్రాంతాలైన రాజగోపురం ఎదురు ప్రాంగణం, కొండపై పరిసరాలు, సింహగిరి మెట్లు, కాలినడక మార్గాలు భక్తులు ఎక్కువగా తరచే ప్రదేశాలు కావడం వల్ల పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యతనిచ్చారు.

**ప్రతిజ్ఞా కార్యక్రమం - పరిశుభ్రతకు ప్రజా చైతన్యం..**

శుభ్రత కార్యక్రమాల అనంతరం "స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ" నిర్వహించడం ఈ కార్యక్రమానికి ప్రధాన విశేషంగా నిలిచింది. ఇందులో ఉద్యోగులు, సిబ్బంది కలసి క్రింది అంశాలపై ప్రతిజ్ఞ చేశారు.

ప్రతిరోజూ పరిశుభ్రతకు కొంత సమయం కేటాయించాని, తడి చెత్త, పొడి చెత్త వేరు చేయాలని, సమాజంలో పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని, పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధనలో భాగస్వాములు కావాలని, స్వచ్ఛత కోసం శ్రమదానం చేయాలని ఈ ప్రతిజ్ఞ ద్వారా ఆధ్యాత్మిక స్థలాలను పరిశుభ్రంగా ఉంచాలనే సాంఘిక బాధ్యతను చైతన్యవంతంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమం దేవస్థానం నిర్వహణలో ఉన్న వ్యవస్థత, భద్రతాపరమైన అప్రమత్తత, మరియు ప్రజల సంక్షేమంపై దృష్టిను స్పష్టంగా చూపిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన "స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాన్ని ఆలయ స్థాయి వరకు దిగుమతి చేసుకొని నిష్ఠతో అమలు చేయడం, పాలనా వ్యవస్థ చక్కగా పనిచేస్తోందనే సంకేతం. భక్తుల అనుభవాన్ని మెరుగుపరచడం. శుభ్రత అంటే కేవలం ఆహ్లాదకరమైన దృశ్యం కాదు, ఇది భద్రత, ఆరోగ్యం, విశ్రాంతికి మూలం. ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉండటం వల్ల భక్తులలో ఆధ్యాత్మిక అనుభూతి పెరుగుతుంది. పర్యావరణ దృష్టితో ఆలయ పరిరక్షణ, పర్వత ప్రాంతమైన సింహగిరిని పరిశుభ్రంగా ఉంచడం వలన పర్యావరణ పరిరక్షణకు కూడా ఇది దోహదం చేస్తుంది. "స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం కేవలం ఒక ప్రభుత్వ ఆదేశం మాత్రమే కాదు. ఇది ప్రతి పౌరుని, ప్రతి ఉద్యోగిని, ప్రతి భక్తుని సామాజిక బాధ్యతను గుర్తు చేసే ఉద్యమంగా విశ్వాసాన్ని కలిగించే పనిగా పని చేస్తుందన్నారు.

# శ్రీ స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గణబాబు

## ఆలయ అధికారులిచ్చిన ఆత్మీయ ఆహ్వానం





**సింహాచలం, పెన్ పవర్, అక్టోబర్ 18 :** ఉత్తరాంధ్ర భక్తికేంద్రమైన ఆలయంలో ఆధ్యాత్మిక హృదయంగా నిలిచిన సింహాచలం దేవస్థానం, అనాది కాలంగా భక్తులకు శరణ్యంగా, సంకష్ట నివారకంగా, సంప్రదాయపరమైన విశ్వాస కేంద్రంగా కొనసాగే దైవనివాసం. శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వైభవంతో చెలిమె చేసుకున్న ఈ దేవాలయం, భక్తకోటిని ఆకర్షిస్తూ, కలుసుకునే ప్రతి ఒక్కరిని ఆధ్యాత్మిక చైతన్యంతో అలరారుస్తోంది. ఈ మహిమాన్విత ఆలయాన్ని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో ప్రభుత్వ విప్ హోదాలో ఉన్న పెతకంశెట్టి గణ వెంకట రెడ్డి నాయుడు (గణబాబు) శనివారం సందర్శించారు. తన కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

**ఆలయ అధికారులు ఇచ్చిన ఆత్మీయ ఆహ్వానం..**

ఈ సందర్భంగా, దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు ఆదేశాల మేరకు ఆలయ అధికార బృందం గౌరవనీయ అతిథులకు ఆత్మీయ ఆహ్వానం పలికింది. ప్రధానంగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధా, పర్యవేక్షణాధికారి వెంకటేశ్వరరావు, ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు నాదస్వర బృందం, వేదపండితులు వీరు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో, వేదమంత్రాలతో, మంగళవాయిద్యాల నినాదాలతో గణబాబుని ఆలయంలో ఆహ్వానించారు.

**దివ్య దర్శనం - పౌరాణిక పద్ధతుల అనుసరణ..**

ప్రభుత్వ విప్ గణబాబు ఆలయ ప్రవేశానికి ముందు శ్రీ స్వామివారి కప్పస్తంభాన్ని ఆలింగనం చేయడం ద్వారా శుద్ధి, భక్తి భావాన్ని వ్యక్తీకరించారు. అనంతరం బేడా మండప ప్రదక్షిణ, అంతరాలయంలో స్వామివారి దర్శనం, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు అత్యంత భక్తిశ్రద్ధతో పూజలు నిర్వహించి, గౌరవ అతిథికి స్వామివారి ఆశీస్సులు అందించారు.

**వేదాశీర్వచనాలు - సత్కారం..**

వేదపండితులు, గణబాబుకి సంప్రదాయబద్ధంగా వేదాశీర్వచనాలు అందించారు. అనంతరం దేవస్థానం తరఫున శేష వస్త్రం, శ్రీ స్వామివారి ప్రసాదాలు అందించి, గౌరవపూర్వకంగా సత్కరించారు.

## వైభవంగా శ్రీ స్వామివారి గ్రామ తిరువీధి మహోత్సవం





**సింహాచలం, పెన్ పవర్, అక్టోబర్ 18 :** శ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామివారి దేవస్థానంలో సంక్రమణం పర్వదినాన్ని పురస్కరించుకొని, శ్రీవారి గ్రామ తిరువీధి మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఆలయ ప్రధాన అర్చకులు మరియు సిబ్బంది సమక్షంలో, సంప్రదాయ బద్ధంగా, వేద మంత్రఘోషల మధ్య ఈ మహోత్సవం జరగడం భక్తులని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా స్వామివారు అలంకార భూషితుడై, వాహనంపై విహరించుచు గ్రామ వీధుల్లో ఉత్సవ విగ్రహంగా భక్తులకు దర్శనమిచ్చారు. వేద పండితులు శుభ ముహూర్తానందు పూజలు నిర్వహించగా, భక్తజన సమూహం "ఓం నృసింహాయ నమః" అనే నినాదాలతో శ్రీవారికి హారతులు ఇచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం పొందారు. ఆలయ ప్రాంగణమంతా మంగళ వాయిద్యాలతో మార్మోగి పోయింది. ఆలయ పాలక మండలి మరియు సిబ్బంది ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేశారు. ప్రముఖ సేవకులు, వేద పండితులు, స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా ఈ ఉత్సవంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అలయ అధికారులు మాట్లాడుతూ, "ఈ పర్వదినం శ్రీ స్వామివారి మహిమను ప్రతిబింబించే అరుదైన సందర్భం. సంక్రమణ పర్వదినంలో స్వామివారి గ్రామయాత్ర భక్తులకి విశేషమైన అనుభూతిని కలిగిస్తుంది," అని తెలిపారు.

## రైతులకు వ్యవసాయ పనిముట్ల పంపిణీ



**గిరిజన వికాస్ స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమం**

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,అక్టోబర్ 18:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం పెదవలస పంచాయతీ బంధావీధి గ్రామంలో గిరిజన వికాస్ స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు వ్యవసాయ పనిముట్లు (కస్టమర్ హైరింగ్ సెంటర్ ద్వారా) పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీకే వీధి మండలం వ్యవసాయ అధికారి గిరిబాబు ముఖ్య అతిథిగా హాజరై రైతుల చేతుల మీదుగా పనిముట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులు వ్యయాన్ని తగ్గించుకోవడమే కాకుండా, పర్యావరణానికి మేలు చేస్తారు. ప్రభుత్వ పథకాలతో పాటు ఈ విధమైన కార్యక్రమాలు రైతుల ఉత్పత్తి పెరుగుదలకు తోడ్పడతాయి" అని తెలిపారు. కార్యక్రమంలో పెదవలస పంచాయతీ అగ్రికల్చర్ అసిస్టెంట్ కోరాబు నాగ శంకర్, గిరిజన వికాస్ సిబ్బంది పి.సి. యమున, జి.పి.ఎల్.సి. పోతురాజు, ఎఫ్.ఏ. మర్రి సత్యనారాయణ, పూజారి బాలరాజు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా ధన్వంతరి జయంతి ఉత్సవాలు

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో వైశాఖంలో వేడుకలు





**ఎన్ఏడి, పెన్ పవర్, అక్టోబర్ 18 :** శ్రీ భగవాన్ మహర్షి ధన్వంతరి జయంతిని పురస్కరించుకుని విశాఖ జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం (రిజి.నెం.500/82) ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ఐటీఐ జంక్షన్‌లోని జిల్లా కార్యాలయంలో ఆద్యంతం ఆధ్యాత్మిక శోభతో సాగింది. ఆయుర్వేదానికి మూలపురుషులైన ధన్వంతరి స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి, పూజ కార్యక్రమంతో జయంతి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరవ పైడిరాజు మాట్లాడుతూ, "ప్రతి సంవత్సరం మా సంఘం తరపున ధన్వంతరి జయంతిని ఘనంగా నిర్వహించడం గర్వంగా ఉందని, ఈ ఉత్సవాలను ప్రభుత్వ కార్యక్రమంగా గుర్తించి జీఓ జారీ చేయాలని కోరుతున్నామని పేర్కొన్నారు. అధ్యక్షుడు కోడూరు గణపతిరావు మాట్లాడుతూ, "మా సంఘం ఈ ఉత్సవాన్ని ప్రతి ఏడూ అతి పెద్ద పండుగలా జరుపుకుంటోంది. భవిష్యత్తులో ఇది ప్రభుత్వ ఆధ్వర్యంలో జరగాలన్నది మా ఆకాంక్ష" అని చెప్పారు. గౌరవ అధ్యక్షులు ముసిడిపల్లి రమణ మాట్లాడుతూ, "ధన్వంతరి స్వామి మా కులదైవం. ఆయుష్మాన్ ప్రోగ్రామ్ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఆయుర్వేదాన్ని ప్రోత్సహిస్తుండటం గర్వకారణం" అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు బయ్యవరపు నర్సింగరావు, నల్లబిల్లి సత్యనారాయణ, మల్లువలస వర్మ, పైడివాడ శ్రీనివాసరావు, చింతపల్లి సూర్యనారాయణ, మల్లువలస వెంకటరమణ, చింతపల్లి సూర్య, ఆతవ లక్ష్మణరావు, కురువాడ రమేష్, ఆతవ అచ్యుతరావు తదితర సంఘ నాయకులు పాల్గొన్నారు.

# లక్ష్మీనగర్‌లో మొక్కల నాటే కార్యక్రమం విజయవంతం

## జోన్-8, 91వ వార్డులో ట్రీ ప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమం







**గోపాలపట్నం, పెన్ పవర్, అక్టోబర్ 18 :** లెవెల్ ఐఇసి మరియు యాక్టివిటీ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ట్రీ ప్లాంటేషన్ డ్రైవ్ ఇన్ వెకెంట్ ల్యాండ్స్ అనే కార్యక్రమాన్ని గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ విజయవంతంగా నిర్వహించింది. ఈ రోజు 91వ వార్డు, లక్ష్మీనగర్ ఈ బ్లాక్ మండల ప్రాథమిక పాఠశాల గ్రౌండ్, ఆవరణలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ఆదేశానుసారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో జీవీఎంసీ సిబ్బంది, 91వ వార్డు నాయకులు నరవ అనూష, అలజింగి శ్రీను, శివ, అలాగే స్కూల్ ప్రిన్సిపాల్ ప్రభాకర్ రావు, మోహనరావు, వార్డు సిఓ ఝూన్సీ, ఆర్ పిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు రకాల మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించబడింది. లక్ష్యంగా ఉన్న పచ్చదనాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని, విద్యార్థుల్లో ప్రకృతి ప్రేమను పెంచే దిశగా ఇది ఒక మంచి అడుగు అని ప్రతినిధులు పేర్కొన్నారు. స్థానికులు కూడా ఈ కార్యక్రమానికి సహకరించి, భాగస్వామ్యం కావడం విశేషం. 91వ వార్డు పరిధిలోని ఖాళీ భూముల్లో పచ్చదనం పెంపొందించేందుకు ఈ తరహా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.

# రూ.20 లక్షలతో జీవీఎంసీ 93వ వార్డులో అభివృద్ధి పనులు ప్రారంభం



**పెందుర్తి, పెన్ పవర్, అక్టోబర్ 18 :** జీవీఎంసీ 93వ వార్డు పరిధిలోని బాలాజి గార్డెన్స్, ఎస్ ఎల్ బి నగర్‌లో అభివృద్ధి పనులు శుభారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు, పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, వార్డు కార్పొరేటర్ రాపర్తి త్రివేణి వరప్రసాద్ (కన్నా) పాల్గొన్నారు. ఈ అభివృద్ధి పనుల కోసం జీవీఎంసీ వార్డు అభివృద్ధి నిధుల నుంచి రూ. 20 లక్షలను మంజూరు చేయగా, వాటి ద్వారా సిసి రోడ్డు నిర్మాణం ప్రారంభమైంది. శనివారం కార్పొరేటర్ రాపర్తి కన్నా, వరసిద్ధి వినాయక వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు ఈ.సుజాత, సెక్రటరీ పద్మావతి, సభ్యులు ఎం. కోటేశ్వరరావు, జెడి.చక్రవర్తి, వై. ప్రసాదరావు, సత్యారావు గార్లతో కలిసి పనుల పర్యవేక్షణ నిర్వహించారు. పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాల్సినదిగా అధికారులను కోరినట్లు తెలిపారు. అలాగే, రోడ్డు పూర్తయ్యాక, ప్రతి అపార్ట్‌మెంట్ ఎదుట వారు వాటర్‌తో రోడ్డు తడిపి సురక్షితంగా వాడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమాలు

## పద్మనాభం మండల ప్రత్యేక అధికారి జ్ఞాన వేణి






**పద్మనాభం,పెన్ పవర్, అక్టోబర్ 18 :** పద్మనాభం మండలంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీమతి జ్ఞాన వేణి మాట్లాడుతూ, స్వచ్ఛమైన గాలి ఆరోగ్యమైన జీవనం అనే ఉద్దేశంతో ప్రజల్లో అవగాహన పెంచడం ప్రధాన లక్ష్యంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో అవగాహన ర్యాలీలు, ప్రతిజ్ఞ కార్యక్రమం, మొక్కలు నాటే కార్యక్రమం, శుభ్రత కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

అలాగే, ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన సోలార్ రూఫ్ పథకం పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు బైక్ ర్యాలీ కూడా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ ఎంపీడీవో రమణ మండల పరిషత్ పరిపాలన అధికారి జి. జయ ఉమ గారు, రిసర్వే డీటీ శ్రీనివాసరావు , ప్రజా ప్రతినిధులు, కేజీబీవీ విద్యార్థులు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఇది స్థానిక ప్రజలకు స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ మరి యు సౌర శక్తి వినియోగంపై మంచి అవగాహన కల్పించడంలో ముఖ్యపాత్ర పోషించిందని అధికారులు తెలిపారు.

# శ్రీ స్వామివారి దర్శించుకున్న కళా వెంకట్రావు దంపతులు





**సింహాచలం, పెన్ పవర్, అక్టోబర్ 18 :** శ్రద్ధ, భక్తి, సంప్రదాయం పరిపూర్ణంగా వెలిసిన సింహాచలక్షేత్రం ఈ శనివారం మరోసారి భక్తజనంతో నిండిపోయింది. ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయాన్ని చీపురుపల్లి శాసనసభ్యులు కళా వెంకట్రావు తన సతీమణితో కలిసి ఘనంగా దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న వారిని ఆలయ పర్యవేక్షణాధికారి బి. సత్య శ్రీనివాస్ వారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. పూర్ణకుంభంతో, వేద మంత్రోచ్చారణల మధ్య ఆలయ ప్రవేశద్వారం నుండి ఆలయ గర్భగుడివరకు వారికి వందనం చేశారు. అనంతరం దంపతులు శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారిను దర్శించుకుని, విశేష పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పండితుల నేతృత్వంలో నైవేద్యార్చన, మంత్రోచ్చారణలతో కూడిన ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. పూజ అనంతరం ఆలయ వేదపండితులు శాస్త్రోక్తంగా వేదాశీర్వచనము ఇచ్చారు. దర్శనానంతరం ఆలయ అధికారులు శాసనసభ్యుల దంపతులకు శ్రీ వారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళా వెంకట్రావు ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఆలయ వాతావరణం ఆధ్యాత్మికతతో పరవశింపజేసింది.

# దివంగత వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం

- ప్రభుత్వ విప్ గణబాబు చేతుల మీదుగా అందజేత
- 92వ వార్డ్, ఇందిరానగర్‌లో సామాజిక సేవా కార్యక్రమం





**గోపాలపట్నం, పెన్ పవర్, అక్టోబర్ 18 :** పశ్చిమ నియోజకవర్గంలోని 92వ వార్డ్, ఇందిరానగర్‌కు చెందిన లక్ష్మణరావు అనే వ్యక్తి ఇటీవలి కాలంలో అనారోగ్య కారణాలతో మృతి చెందారు. ఈ దుర్విపరిణామం పట్ల ఆయన స్నేహితులు, కుటుంబ సభ్యులు లోతైన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దివంగత లక్ష్మణరావు కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునే నిమిత్తంగా, వారి స్నేహితులు స్వచ్ఛందంగా సహాయం చేసి ఆర్థిక సాయం మరియు రేషన్ సరుకులను సేకరించారు. ఈ సహాయాన్ని ప్రభుత్వ విప్ గణబాబు చేతుల మీదుగా అధికారికంగా వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నారిపిన్ని సత్తిరాజు, అలాగే దివంగత వ్యక్తి సన్నిహితులు నాగు, సూరిబాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, "లక్ష్మణరావు మంచి మిత్రుడే కాక మంచి మానవతావాది కూడా. అతని కుటుంబాన్ని ఈ సంక్షోభ సమయంలో వదిలిపెట్టకుండా అండగా నిలవడం మా బాధ్యతని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్ గణబాబు మాట్లాడుతూ ఈ స్థాయిలో స్నేహితులు కలిసికట్టుగా ఓ కుటుంబానికి అండగా ఉండడం నిజంగా హర్షణీయమైన విషయం. ఇది యువతకు మార్గదర్శకం కావాలి. ప్రభుత్వ, ప్రజా సహకారంతో ఇలాంటి కుటుంబాలకు సకాలంలో సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## జీఎస్టీ సంస్కరణలు ప్రజా శ్రేయస్సు దిశగా కూటమి ప్రభుత్వ బాటలో అడుగు గండి బాబ్జి





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 18 :**కూటమి ప్రభుత్వం ప్రజా శ్రేయస్సే ప్రధాన లక్ష్యం గా ముందుకు సాగుతుందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ ఆయి ల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి తెలిపారు.ఆయన శనివారం ఆంధ్ర విశ్వవి ద్యాలయం మైదానంలో జరుగుతున్న జీఎస్టీ ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజా క్షేమం కోసం కేంద్ర ప్రభు త్వం జీఎస్టీ సంస్కరణలను చేపట్టిందని చెప్పా రు. ఈ సంస్కరణల వల్ల ధరలు స్థిరపడి, విని యోగదారులకు సరసమైన రేట్లకు వస్తువులు లభ్యమవుతున్నాయి. అదే సమయంలో వ్యా పార వర్గాలకు కూడా లాభదాయకంగా మారిం ది, అని గండి బాబ్జి పేర్కొన్నారు. ఎగ్జిబిషన్‌లో వినియోగదారులు, వ్యాపారులతో చర్చించినప్పుడు, సంస్కరణల అనంతరం మా ర్కెట్ పరిస్థితులు మెరుగుపడ్డాయని, ప్రజలలో సంతృప్తి పెరిగిందని తెలిపారు. ప్రభుత్వం తీసు కున్న ఈ నిర్ణయాలు ద్వంద ప్రయోజనాన్ని అందిస్తున్నాయని ప్రజలకు చౌక ధరలు, ప్రభు త్వానికి ఆదాయం పెరుగుదల సాధిస్తున్నా యని ఆయన అన్నారు.

తరువాత ఎగ్జిబిషన్‌లో ప్రదర్శనకు ఉంచిన ద్విచక్ర వాహనాన్ని స్వయంగా నడిపి పరిశీలిం చిన గండి బాబ్జి, కొత్త పన్ను విధానం నేపథ్యం లో దేశ ఆర్థిక వ్యవస్థ మరింత పారదర్శకంగా మారుతుందనే నమ్మకం వ్యక్తం చేశారు.

## కాసులమ్మ పార్థీవ దేహానికి నివాళులు

- ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు
- మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి





**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 18 :-** మన్యవాసి గాస్పెల్ ఫెలోషిప్ వ్యవస్థాపకుడు డా. పాతుని డేవిడ్ రాజు జీవిత సహచరిణి పాతుని కాసులమ్మ (తల్లి సమానులు కీ.శే. కాసులమ్మ ) నిన్న రాత్రి అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. ఈ వార్త తెలిసిన వెంటనే చింతపల్లి మండల కేంద్రానికి చేరుకున్న ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు , కాసులమ్మ పార్థీవదేహానికి పూలమాలలు సమర్పించి నివాళు లుఅర్పించారు.అంత్యక్రియల సందర్భంగా పాస్టర్ డేవిడ్ రాజుతో ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ, కాసులమ్మ మానవసేవతో, ఆధ్యాత్మికతతో గడపిన జీవితం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని వ్యాఖ్యానించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె పవిత్రాత్మకు శాంతి చేకూర్చాలని ఆ పరమేశ్వరుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, చింతపల్లి ఎంపీపీ కోరాబు అనూష దేవి, సర్పంచ్ పుష్పలత, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, జిల్లా క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు వసుపరి తిమోతి, నేతలు మోద బాబురావు, పాంగి గణబాబు,మాజీ వైస్ ఎంపీపీ భూసారి కృష్ణారావు, సీనియర్ నాయకులు సాగిన గంగన్న పడాల్, నాయకులు మోహన్ తదితరులు పాల్గొన్నారు.కాసులమ్మ స్మృతి చిరస్థాయిగా నిలిచిపోతుందని వివిధ మండలాల నుంచి వచ్చిన పాస్టర్లు, క్రైస్తవులు, గ్రామ ప్రజలు సంతాపం వ్యక్తం చేశారు.

## ఘనంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలు

**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 18:** జగ్గంపేట శివారు పరిణయ ఫంక్షన్ హాల్ లో శనివారం జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో జగ్గంపేట ఎమ్మెల్యే, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండల సభ్యులు జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, జగ్గంపేట జనసేన ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్, ప్రత్తిపాడు, తుని, కాకినాడ, కాకినాడ రూరల్, మండపేట, అమలాపురం ఎమ్మెల్యేలు వరుపుల సత్య ప్రభ, యనమల దివ్య, వనమాడి కొండబాబు, పంతం నానాజీ, వేగుళ్ళ జోగేశ్వరరావు, అయితా బత్తుల ఆనందరావు, ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖర్, అనంతబాబు, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, రూడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు, మెట్ల రమణబాబు, గుణ్ణం చంద్రమౌళి, గన్ని కృష్ణ తదితరులు హాజరై ఎమ్మెల్యే నెహ్రూ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజవర్గం నుంచి దాదాపు 15 వేల మంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చారు. అభిమానులందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల అనీష్ నెహ్రూ, టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు. జనసేన ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఎమ్మెల్యే నెహ్రూకు వెండి కిరీటం పెట్టి, సాలువాతో సత్కరించి, 24క్యారెట్ బంగారు వెంకటేశ్వర స్వామి, పద్మావతి అమ్మవారి గోల్డ్ ప్లేట్లు బహుకరించారు.

# డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర బి స్వర్ణ ఆంధ్ర







**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 18 :** స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం విజయభారతి విద్యార్థులకు తెలియజేశారు. శనివారం కళాశాలలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో డిగ్రీ కళాశాల స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కోఆర్డినేటర్ శ్రీ ఐ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ వాహన కాలుష్యాన్ని తగ్గించి స్వచ్ఛమైన గాలి కొరకు ప్రజా రవాణా వాహనాలను ఉపయోగించాలని మరియు విరివిగా మొక్కలు నాటాలని అన్నారు. సోలార్ విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేటట్లు నా వంతు కృషి చేస్తానని, పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని విద్యార్థులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల జువాలజీ అధ్యాపకులు డాక్టర్ వి. రమణ, పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు శ్రీ జి .జగదీష్ బాబు మరియు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు , అధ్యాపకులు విద్యార్థిని , విద్యార్థులు పాల్గొన్నారు.

## దుగ్గిరాల పంచాయతీలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం





**ఏలూరు అక్టోబర్ 18 పెన్ పవర్ :** పెదవేగి మండలం దుగ్గిరాల గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమములో భాగంగా, క్లీన్ ఎయిర్,వాయు కాలుష్యం నివారణ పై ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు,కాలుష్యం వలన వ్యాప్తి చెందే వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండాలని,పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు. క్లీన్ ఎయిర్ స్వచ్ఛ గాలి థీమ్ తో దుగ్గిరాల గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, మొక్కలు నాటితే సరిపోదని సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలన్నారు.ప్రతి ఒక్కరూ సైకిల్ వినియోగానికి, నడకకు ప్రాధాన్యతను ఇవ్వాలని దీనివలన పర్యావరణ పరిరక్షణకు, మన ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరం అన్నారు. వాతావరణ కాలుష్యం ప్రజలు ఆరోగ్యంపై ఏటువంటి దుష్ప్రభావం ఉంటుందో ప్రతి ఒక్కరికి తెలియజేయవలసిన అవసరం ఉందన్నారు. చిన్న చిన్న పనులకు సైకిల్ వినియోగం, ప్రతిరోజు నడక, యోగా, వ్యాయామం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పరిశ్రమలు యూనిట్లలో వాతావరణం కలుషితం కాకుండా తీసుకోవలసిన చర్యలపై ఆ యాజమాన్యాలకు అవగాహన కల్పించాలన్నారు. వ్యర్థ పదార్థాలను కాల్చడం ద్వారా వాతావరణం కలుషితం అవుతుందన్న విషయాలను ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సోలార్ యూనిట్లు వినియోగాన్ని ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కట్టెలు పొయ్యి స్థానంలో ఎల్పిజి వాడకాన్ని ప్రోత్సహించాలన్నారు. దీపావళి రోజున వాతావరణం కలుషితం చేయని క్రాకర్స్ ను మాత్రమే వాడాలని సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించి గ్రామాన్ని ప్రథమ స్థానంలో ఉండేలా అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, దుగ్గిరాల సర్పంచ్ గుంజా క్రీస్తుమణి, గుంజా మధు ,వైస్ సర్పంచ్ చింతమనేని శివగోపాల్ , పంచాయితీ కార్యదర్శి రాజా సాయికృష్ణ , తెదేపా నాయకులు చింతమనేని సతీష్, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ వాయువులే ఆరోగ్యాన్ని సంరక్షించే కవచాలు





**-ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి**

**ఏలూరు అక్టోబర్ 18 పెన్ పవర్ :** పర్యావరణ హితాన్ని కాంక్షించే ప్రతిఒక్కరూ మొక్కలను విరివిగా పెంచాలని ఎమ్మెల్యే బడేటి చంటి పిలుపునిచ్చారు. ఏలూరు నగరపాలక సంస్థ 20వ డివిజన్ నరసింహారావు పేటలో శనివారం స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతినెలలో వచ్చే మూడో శనివారం నిర్వహించే ఈ కార్యక్రమంలో ఈ నెలలో క్లీన్ ఎయిర్ అనే థీమ్‌ను నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్‌లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. తొలుత వారికి ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం క్లీన్ ఎయిర్ థీమ్‌పై ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి ఎమ్మెల్యే, మేయర్‌లు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ పరిశుభ్రతా సూత్రాలను పాటించేందుకు ప్రతిఒక్కరూ కంకణబద్దులు కావాలని పిలుపునిచ్చారు. దానిలో భాగంగానే మొక్కలు నాటే కార్యక్రమాన్ని విరివిగా చేపట్టాలని సూచించారు. పచ్చని చెట్లే స్వచ్ఛ వాయువులను అందిస్తాయని, తద్వారా వ్యాధుల బారినపడే పరిస్థితులకు అడ్డుకట్ట పడుతుందని, వర్షపాతం పెరిగితే దానివల్ల కూడా వాయుకాలుష్యం తగ్గుముఖం పడుతుందని ఆయన పేర్కొన్నారు. మేయర్ నూర్జహాన్ మాట్లాడుతూ ఏలూరును స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దేందుకు అందరి సహకారం అవసరమన్నారు. ప్రజల బాధ్యతాయుతమైన బాగస్వామ్యంతోనే వాయుకాలుష్యం నివారణ సాధ్యమవుతుందని ఆమె స్పష్టం చేశారు. కార్యక్రమంలో దాసరి ఆంజనేయులు, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, డిప్యూటి మేయర్లు పప్పు ఉమామహేశ్వరరావు,కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు, కార్పొరేషన్ కమిషనర్ ఎ. భానుప్రతాప్, జనసేన నాయకులు నారా శేషు, క్లస్టర్ ఇంచార్జ్ ఆర్ ఎన్ ఆర్ నాగేశ్వరరావు, టిఎన్టియుసి నాయకులు కోలపల్లి ఉమాశంకర్, ప్రభుత్వాసుపత్రి మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ రావి గోపాల కృష్ణయ్య, నగర ప్రముఖులు పాలడుగు రాజేంద్ర ప్రసాద్, గూడూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి తహశీల్దార్ అకస్మాత్తుగా బదిలీ

- కూటమి ప్రభుత్వం రాజకీయ ప్రతీకారం
- ఎంపీపీ అనూష దేవి, జెడ్పీటీసీ బాలయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం

**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 18 :-** మండల ప్రజల ఆవేదన మండల తహశీల్దార్‌ను మూడు నెలలు కూడా పూర్తికాకుండానే అకస్మాత్తుగా బదిలీ చేయడం తీవ్ర ఆగ్రహానికి గురిచేసింది. ఈ నిర్ణయాన్ని ఎంపీపీ కోరాబు అనూష దేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య తీవ్రంగా ఖండించారు. తమ మండలానికి కొత్తగా వచ్చిన తహశీల్దార్ చిత్తశుద్ధితో పని చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి, రెవెన్యూ సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని వారు తెలిపారు.అలాంటి అధికారిని అకారణంగా బదిలీ చేయడం దారుణమని అనూష దేవి, బాలయ్య మండిపడ్డారు. అధికారుల నిజాయితీకి బదులుగా కూటమి రాజకీయాలు ముందుకు వస్తున్నాయని వారు వ్యాఖ్యానించారు. గిరిజన ప్రాంతాలలో ప్రజలకు ఆధారంగా నిలుస్తున్న అధికారులను బదిలీ చేయడం వెనుక ఉన్న నేతలు ఎవరో ప్రభుత్వం బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.గిరిజన అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న అధికారులను తొలగించడం, గిరిజనులకు ఉపాధి ఇస్తున్న కాఫీ ప్రాసెసింగ్ యూనిట్‌ను మైదాన ప్రాంతాలకు తరలించడం, మెగా డిఎస్ పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేయడం ఇవి కూటమి ప్రభుత్వానికి అలవాటైపోయాయని వారు ఆరోపించారు.తహశీల్దార్ బదిలీని తక్షణం రద్దు చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని నేతలు కోరారు. లేకుంటే మండల ప్రజాసంఘాలు, గిరిజన సంఘాలతో కలసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని స్పష్టం చేశారు.



# సేనతో సేనాని..

**విజయవాడ, అక్టోబరు 18, పెన్ పవర్:**
రాజకీయ వ్యవస్థలో నవతరం యువతను భాగస్వామ్యం చేసేందుకు, సమాజంలో మార్పు కాంక్షించే ప్రతీ ఒక్కరికీ వారి వంతు సేవలు మాతృభూమికి అందించే అవకాశం కల్పించేందుకు "సేనతో సేనాని – మన నేల కోసం కలిసి నడుద్దాం" అంటూ ఒక వినూత్నమైన కార్యక్రమాన్ని జనసేన పార్టీ ప్రకటించింది. ఈ కార్యక్రమం ద్వారా ఔత్సాహిక యువతీ, యువకులు తమకు నచ్చిన అంశాన్ని ఎంచుకుని సేవలు అందించే అవకాశాన్ని ఈ వేదిక కల్పించనుంది. మార్పు కోరుకుంటే రాదు – మార్పు కోసం ప్రయత్నిస్తే వస్తుంది. ఈ ప్రయత్నంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకునేందుకు రిజిస్టర్ చేసుకునే అవకాశాల్ని కల్పించారు. సేనతో సేనాని కార్యక్రమం ఆగస్టు 28 నుంచి 30 వరకు విశాఖపట్నంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియం లో విస్తృత స్థాయిలో జరిగింది. జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్తలు, యువత వేలాదిగా పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ ప్రసంగంలో పార్టీ భవిష్యత్ ప్రణాళికలు, ఉత్తరాంధ్ర అభివృద్ధి, సమాజ సేవలు చర్చించారు. పోరాటం చేసేవాడే వీరుడు కాదు, అండగా నిలబడిన ప్రతి ఒక్కరూ వీరులే అని ఆయన అన్నారు. ఆ సమావేశం స్ఫూర్తిని కొనసాగించేందుకు ఈ ఏర్పాటుచేశారు. పాల్గొనాలనుకునే యువత QR కోడ్ స్కాన్ చేసి లేదా లింక్ ద్వారా రిజిస్టర్ చేసుకోవచ్చు. పార్టీ అధికారిక సోషల్ మీడియా పోస్టలలో QR కోడ్ అందుబాటులో ఉంది. లైవ్ స్ట్రీమింగ్ కోసం యూట్యూబ్ లింక్: https://www.youtube.com/live/Xxj7UsGllrQ. ఈ కార్యక్రమం జనసేన పార్టీకి రెట్టింపు బలాన్ని ఇస్తుందని, యువతను సమాజ సేవలోకి తీసుకువచ్చి భవిష్యత్ నాయకులను తయారు చేస్తుందని భావిస్తున్నారు.

# వైజాగ్ లో రహేజ పెట్టుబడులు

**విశాఖపట్టణం, అక్టోబరు 18, పెన్ పవర్:** విశాఖలో ఇదివరకే గూగుల్, టీసీఎస్ డేటా సెంటర్లు ఏర్పాటుకు చర్యలు చేపట్టాయి. పలు కొత్త సంస్థలు, ఐటీ కంపెనీలు నగరానికి వస్తే త్వరలోనే విశాఖ రూపురేఖలో మారనున్నాయి. ఈ క్రమంలో ప్రముఖ నిర్మాణ సంస్థ కె.రహేజా కార్పొరేషన్ విశాఖలో ఇన్వెస్ట్ చేయడానికి నిర్ణయం తీసుకుంది. విశాఖలో త్వరలో ఏర్పాటు కానున్న డేటా సెంటర్లు, ఐటీ సంస్థలకు అవసరమైన వాణిజ్య, నివాస భవనాల సముదాయాలు నిర్మించేందుకు రహేజా సంస్థ పెట్టుబడులు పెట్టనుంది. దీని ద్వారా దాదాపు 28.65 లక్షల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ అందుబాటులోకి వస్తుందిఈ ప్రాజెక్టు విశాఖలో ఐటీ రంగం అభివృద్ధికి, ఉత్పాదకత పెరుగుదలకు, అలాగే ఉద్యోగ అవకాశాలు సృష్టించడానికి వీలుంటుంది. ఈ ప్రాజెక్టు కోసం సంస్థ రూ.2,172.26 కోట్లు ఇన్వెస్ట్ చేయనుంది. మధురవాడ ఐటీ హిల్ నంబరు–3లో 27.10 ఎకరాలు భూమిని ప్రాజెక్టు కోసం కేటాయించాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరింది. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 9,681 మందికి ఉపాధి, ఉద్యోగావకాశాలు లభిస్తాయని రహేజా సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి చేసిన ప్రతిపాదనలో పేర్కొంది.విశాఖలో గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఏఐ ఆధారిత డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి ఇటీవల ఢిల్లీలో సంస్థ ప్రతినిధులతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. గూగుల్ సంస్థ ఏపీలో ఏకంగా 1.33 లక్షల కోట్లు ఇన్వెస్ట్ చేస్తుంది. ఈ ప్రాజెక్టు ప్రారంభంతో పలు ఐటీ, దాని అనుబంధ సంస్థలు నగరానికి రాబోతున్నాయి. ఈ సంస్థల ఏర్పాటుకు ఆఫీసు స్థలాలు కావాలి. ప్రస్తుతం మిలీనియం టవర్ 1, 2లో సుమారు 6 లక్షల చదరపు అడుగుల ఆఫీసు స్థలం టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వంటి సంస్థలకు కేటాయించారు. విశాఖకు కొత్తగా రాబోతున్న కంపెనీలకు కార్యాలయ స్థలాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. రహేజా సంస్థ చేపట్టే ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 28.65 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం ఆఫీసు కార్యాలయాల కోసం అందుబాటులోకి రానుంది. ఈ ప్రాజెక్టు విశాఖలో ఐటీ రంగం అభివృద్ధికి, ఉత్పాదకత పెరుగుదలకు, అలాగే భారీ ఉద్యోగ అవకాశాలు సృష్టించడానికి దోహదపడనుంది.మొదటి దశలో 2028 నాటికి వాణిజ్య భవనాలను, నివాస సముదాయాలను 2030 నాటికి పూర్తి చేయాలని రహేజా సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్టు పనుల కోసం రూ.663.42 కోట్లు ఇన్వెస్ట్ చేయనుంది. ఫస్ట్ ఫేజ్ ప్రాజెక్టు పనులతో 9.59 లక్షల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ అందుబాటులోకి రానుందిరెండో దశలో 2031 నాటికి వాణిజ్య భవనాలను, 2035 నాటికి నివాస సముదాయాలను పూర్తిచేసేందుకు రహేజా సంస్థ ప్రణాళికలు సిద్ధం చేసింది. రెండో దశలో రూ.1,418.84 కోట్లు వెచ్చించనుంది. తద్వారా 19.06 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం అందుబాటులోకి తెస్తామని సంస్థ ఏపీ ప్రభుత్వానికి చేసిన ప్రతిపాదనల్లో పేర్కొంది.

## నల్గొండలో బస్సులు బంద్

**నల్గొండ: పెన్ పవర్:** బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా బంద్ కొనసాగుతుంది. శనివారం ఉదయాన్నే అన్ని ఆర్టీసీ బస్సు డిపోల ముందు బీసీ ఐక్య సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టడంతో ఒక్క ఆర్టీసీబస్సు కూడా రోడ్లమీదకి రాలేదు. దీంతో పలుచోట్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మరోవైపు వ్యక్తిగత వాహనాలతో రోడ్లమీదకు వచ్చిన వాహనదారులను నకిరేకల్ బైపాస్ రోడ్డులో టిఆర్ఎస్ శ్రేణులు ఆందోళనచేపట్టారు. ఈ కారణంగా చాలాసేపు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. నిరసనకారులు హైవే మీద టైర్లను వేసి కాల్చివేశారు. పోలీసులు అక్కడికి చేరుకొని వారిని అదుపులోకి తీసుకున్నారు.

## హొటళ్లపై కమ్యూనిస్టుల ప్రతాపం

**కరీంనగర్: పెన్ పవర్:** కరీంనగర్ లో ఓపెన్ చేసిన హొటళ్ళ పై కమ్యునిస్టులు తమ ప్రతాపం చూపారు. బస్ స్టాండ్ సమీపంలోని కల్పన హొటల్, శ్వేతా హొటల్లో సిపిఐ కార్యకర్తలు ప్లేట్లు పగలగొట్టి సామాగ్రిని కింద పడేసారు. బలవంతంగాబంద్ చేయించారు.

## చెరువులో మహిళ మృతదేహం లభ్యం

**సిద్దిపేట: పెన్ పవర్:** ములుగు మండలం తునికిబొల్లారం అయ్యప్ప చెరువులో అనుమానాస్పద స్థితిలో మహిళా మృత దేహం లభ్యం అయింది. మృతురాలు వర్గల్ మండలం మీనాజీ పేట్ కి చెందిన మంకని బాలమణి(50) గా గుర్తించారు పోలీసులు. నల్లటి కవర్ తో కప్పి ఉన్న మృత దేహం ను గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. హత్య చేసి చెరువులో పడవేసినట్లుగా అనుమానిస్తున్నారు. ములుగు ఎస్సై విజయ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బంద్

**కరీంనగర్: పెన్ పవర్:** శనివారం వేకువజామున్నే రోడ్లపైకి వచ్చిన బీసీ సంఘాలు, కాంగ్రెస్ వామపక్ష పార్టీల నేతలు బంద్ నిర్వహించారు. బంద్ సందర్భంగా 11 డిపోల నుంచి ఆర్టీసీ బస్సులు కదలలేదు. బస్సులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ప్రయాణీకులకు ఇబ్బందులు తప్పలేదు. వేములవాడ లో బైక్ పై తిరుగుతూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బంద్ ను పర్యవేక్షించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకై బంద్ కు సహకరించాలని వర్తక వ్యాపార సంస్థలను ఆది శ్రీనివాస్ కోరారు. వ్యాపార సంస్థలు, హొటళ్ళు, విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. అత్యవసర సేవలు మినహా అన్ని బంద్ అయ్యాయి. కరీంనగర్ బస్ స్టేషన్ వద్ద ఇన్ గేట్, ఔట్ గేట్ వద్ద కాంగ్రెస్ వామపక్ష పార్టీల నాయకులు బైఠాయించారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేసారు.

## నవీన్ యాదవ్ విజయం ఖాయం



**హైదరాబాద్: పెన్ పవర్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 50 వేల మెజార్టీతో గెలవడం ఖాయమని పీసీసీ ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. పార్టీ విజయానికి రేపటినుండిజూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించనున్నట్టు ఆయన ప్రకటించారు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వంద శాతం అమలు చేసి తీరుతామని ఆయన అన్నారునియోజవర్గానికి చెందిన పార్టీ యువ నాయకుడు శివ చౌదరి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం రాత్రి కేపీహెచ్బీ కాలనీ ఫోర్త్ ఫేస్ లో పార్టీ సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ఇన్చార్జి రమేష్ ముఖ్య అతిథిగాహాజరై శివ చౌదరికి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో వ్యవస్థలను ధ్వంసం చేసి అభివృద్ధి అన్నది లేకుండా చేశారని
ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 200 మంది కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు వీరందరికీ రమేష్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. బీసీ రిజర్వేషన్ కు తాముకట్టుబడి ఉన్నామన్నారు బీసీ బంధుకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు.

# మోపిదేవి దారెటు

**గుంటూరు, అక్టోబరు 18, పెన్ పవర్:**
మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ రాజకీయంగా తన పతనాన్ని తానే కొనితెచ్చుకున్నట్లయింది. గత కొన్ని నెలల నుంచి మోపిదేవి మాట కూడా వినిపించడం లేదు. రాజ్యసభ సభ్యుడిగా ఉండాల్సిన మోపిదేవి వెంకటరమణ రాజీనామా ఇప్పుడు ఖాళీగా గోళ్లు గిల్లుకుంటూనే ఉన్నారు. మహా అయితే.. రానున్న కాలంలో ఎమ్మెల్సీ పదవి దక్కుతుందేమో కానీ.. టీడీపీ ప్రభుత్వంలో మోపిదేవి వెంకటరమణకు మంత్రి పదవి దక్కడం మాత్రం జరిగే పని కాదు. అందులోనూ రేపల్లెలో తన చిరకాల ప్రత్యర్థి అనగాని సత్యప్రసాద్ ఉన్నప్పుడు మోపిదేవిని బొట్టు పెట్టి పిలిచి మంత్రి పదవి ఇచ్చే అవకాశం ఎంతమాత్రం లేదు. ఇంతోటి దానికి ఎందుకు రాజీనామా చేసి పార్టీ మారారంటూ అనుచరులే ప్రశ్నిస్తున్నారు.. ఇక రేపల్లె నియోజకవర్గంలోనూ వేలు పెట్టే అవకాశం కూడా మోపిదేవి వెంకటరమణకు గాని, ఆయన అనుచరులకు గాని లేదు.
అది అనగాని అడ్డా కావడంతో మోపిదేవి నామమాత్రపు నేతగానే మిగిలిపోయారు. వైసీపీ రాజ్యసభ సభ్యుడిగా ఉన్న మోపిదేవి వెంకటరమణ తన పదవికి రాజీనామా చేశారు. రాజ్యసభకు రాజీనామా చేసి ఆయన ఎమ్మెల్సీగా ఎన్నిక కావాలని భావించారు. కొన్ని నెలల నుంచి మోపిదేవి వెంకటరమణ పదవి కోసం ఎదురు చూస్తూనే ఉన్నారు. ఇప్పటి వరకూ ఐదు ఎమ్మెల్సీ పోస్టులు భర్తీ అయినా అందులో మోపిదేవి పేరు కనిపించలేదు. మూడు టీడీపీ, జనసేన, బీజేపీ చెరొక స్థానం తీసుకున్నా మోపిదేవి వెంకటరమణకు మాత్రం ఛాన్స్ రాలేదు. .. రానున్న ఖాళీల తర్వాత ఏదైనా మోపిదేవి వెంకటరమణకు ఛాన్స్ ఉంటే ఉండవచ్చు. కానీ ఎమ్మెల్సీకి మించి మోపిదేవి వెంకటరమణ ఎదగలేరన్నది వాస్తవం. ఎందుకంటే వైసీపీ నుంచి వచ్చిన నేత కావడంతో పాటు జగన్ కు జిగిరీ దోస్త్ కావడంతో చంద్రబాబు నాయుడు అంత తేలికగా మోపిదేవిని నమ్మే
అవకాశం లేదు. రాజ్యసభ పదవి త్యాగం చేసినందుకు ఎమ్మెల్సీ పదవి దక్కే అవకాశముంది. అదీ ఒక్క ఛాన్స్ వరకూ మాత్రమే అన్నది పార్టీ వర్గాల నుంచి వినిపిస్తున్న మాట. వైసీపీలో ఉన్న సమయంలో ఓడిపోయినా మంత్రిని చేసి, తర్వాత అనుకోని పరిస్థితుల్లో రాజ్యసభ పదవికి ఎంపిక చేసిన పార్టీని కాదని మోపిదేవి వెంకటరమణ సైకలెక్కి ఇప్పుడు బాధపడితే ప్రయోజనం ఏముంటుంది?

# విజయసాయిరెడ్డి యాక్టివ్ పాలిటిక్స్...

**నెల్లూరు, అక్టోబరు 18, పెన్ పవర్:**
మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి తిరిగి రాజకీయాల్లో యాక్టివ్ అయ్యేందుకు సిద్ధమవుతున్నారన్న ప్రచారం జరుగుతుంది. రాజకీయాలకు సన్యాసం చెప్పి తాను వ్యవసాయం చూసుకుంటానని చెప్పిన విజయసాయిరెడ్డికి తిరిగి పాలిటిక్స్ పై మోజు పెరిగిందంటున్నారు. ఆయన తన అత్యంత సన్నిహితుడితో కలసి మాట్లాడినప్పుడు ఈ విషయాన్ని వెల్లడించినట్లు తెలిసింది. అయితే వైసీపీకి రాజీనామా చేసిన విజయసాయిరెడ్డి బీజేపీలో చేరే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్న ప్రచారం జరిగింది. కానీ సాయిరెడ్డి ఇప్పటి వరకూ ఆ పార్టీలో చేరలేదు. బీజేపీ అయినా ఆయనను కాదనుకుని ఉండాలి. లేకుంటే అది ప్రచారానికే పరిమితమయి ఉండాలి. కానీ విజయసాయిరెడ్డి ఇప్పుడు ఏ పార్టీలో చేరతారన్నది ఆసక్తికరంగా మారింది. వైసీపీలో చేరే అవకాశాలు ఎంత మాత్రం లేదు. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ మద్యం కేసులో విజయసాయిరెడ్డి ఇచ్చిన లీకులు కావచ్చు. తర్వాత వైఎస్ షర్మిలతో భేటీ అవ్వడంతో జగన్ పార్టీలోకి రీఎంట్రీ అనేది జరగని పని అని అందరూ అభిప్రాయపడుతున్నారు. అందులో వైఎస్ జగన్ విషయంలో సాయిరెడ్డిని తిరిగి చేర్చుకునేది ఉండకపోవచ్చు. విజయసాయిరెడ్డి చెప్పిన తర్వాత ఏపీ మద్యం కేసులో రాజ్ కేసిరెడ్డి పేరు బయటకు రావడంతో పాటు పలు రకాల ఆరోపణలు చేయడం, జగన్ పై కోటరీ అంటూ విమర్శలు చేయడంతో విజయసాయిరెడ్డిని జగన్ పార్టీలోకి తిరిగి చేర్చుకునే అవకాశాలుండకపోవచ్చు. ఇక విజయసాయిరెడ్డి టీడీపీలో చేరాలనుకున్నప్పటికీ బహుశా చంద్రబాబు నాయుడు అంగీకరించే అవకాశం ఉండకపోవచ్చు. ఎందుకంటే వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు, లోకేశ్ తో పాటు పార్టీపైన చేసిన విమర్శలను క్యాడర్ ఎవరూ మర్చిపోలేదు. సాయిరెడ్డిని పార్టీలో చేర్చుకుంటే క్యాడర్ నుంచే అసహనం వ్యక్తమయ్యే అవకాశముంది. ఇక ఆయనకు ఏపీలో మిగిలిన పార్టీలు ఒక రెండే రెండు. ఒకటి జనసేన రెండు కాంగ్రెస్. జనసేనలో చేరాలనుకున్నప్పటికీ అది కూడా సాయిరెడ్డికి సాధ్యం కాకపోవచ్చు. చేరినా నామమాత్రపు నేతగానే మిగిలిపోవచ్చు. ఇకపోతే మిగిలింది కాంగ్రెస్ ఒక్కటే. ఏపీలో ఏమీ లేని కాంగ్రెస్ కు వైఎస్ షర్మిల పీసీసీ చీఫ్ గా ఉండటంతో కీలకంగా మారే అవకాశముంటుంది. షర్మిలకు రాజకీయంగా వెన్నుదన్నుగా ఉంటారన్న అభిప్రాయం ఎక్కువగా వినిపిస్తుంది. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

# డ్రోన్ హబ్ గా కర్నూలు

**కర్నూలు, అక్టోబరు 18, పెన్ పవర్:**
కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లు పారిశ్రామిక పార్కులో 300 ఎకరాల్లో ఈ డ్రోన్ హబ్ ఏర్పాటు కానుంది. ఇక్కడ విమానాశ్రయం, ఫ్లై జోన్ ఉండటం కారణంగానే ప్రభుత్వం ఓర్వకల్లులో ఈ హబ్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. అయితే, అందరూ అనుకున్నట్లు ఇది కేవలం డ్రోన్ తయారీ కేంద్రం కాదు. ఇది డ్రోన్‌కు సంబంధించి అన్ని విషయాలకు సమగ్ర కేంద్రంగా నిలవనుంది.ఈ హబ్‌లోనే తయారు చేస్తారు. తయారు చేసిన డ్రోన్లను అన్ని విధాలా పరీక్షించే సదుపాయాలు కల్పిస్తారు. అంతే కాకుండా, వివిధ రకాల సాంకేతికతలను కలబోసి కొత్త తరం డ్రోన్ల తయారీ కోసం పరిశోధన మరియు అభివృద్ధి కేంద్రాలను ఈ డ్రోన్ హబ్‌లో ఏర్పాటు చేస్తారు. దీంతో పాటు డ్రోన్ల మరమ్మతులు స్టేషన్స్ ఉంటాయి. ఇక డ్రోన్లకు అవసరమైన సర్టిఫికేషన్ (ధృవీకరణ) వంటి సదుపాయాలన్నీ ఇక్కడ లభిస్తాయి. ఒక్క మాటలో చెప్పాలంటే, ఎండ్ టు ఎండ్ సొల్యూషన్స్ అందించడమే ఈ డ్రోన్ హబ్ ముఖ్య లక్ష్యం.కర్నూలులోని ఓర్వకల్లులో ఏర్పాటు చేసే డ్రోన్ హబ్‌కు ఉన్న మరో ప్రత్యేకత ఏమిటంటే, ప్రపంచంలోనే అతిపెద్ద కామన్ డ్రోన్ టెస్టింగ్ ఫెసిలిటీని ఏర్పాటు చేయనున్నారు. ఇది తయారయిన డ్రోన్ల నాణ్యతకు హామీకి, సరికొత్త ఆవిష్కరణలకు కేంద్రంగా మారుతుంది.ఇక్కడ డ్రోన్లను తయారు చేయడమే కాదు. వీటిని ఆపరేట్ చేసే డ్రోన్ పైలట్‌లు, టెక్నీషియన్లు, ఇంజనీర్లను తయారు చేయడానికి శిక్షణా అకాడమీలు, నైపుణ్యాభివృద్ధి సంస్థలు నెలకొల్పుతారు. దీని ద్వారా పెద్ద ఎత్తున యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి.ఓర్వకల్లు ప్రాంతం కర్నూలు విమానాశ్రయం, జాతీయ రహదారులకు అనుకూలంగా ఉండటమే కాకుండా, హైదరాబాద్–బెంగళూరు వంటి ప్రధాన నగరాలకు దగ్గరగా ఉండటం వల్ల ఈ ప్రాంతం పారిశ్రామికంగా అనుకూలంగా ఉంటుంది. డ్రోన్ హబ్ ఏర్పాటుతో ఈ ప్రాంత రూపురేఖలే మారిపోనున్నాయి.
కర్నూలులో ఈ డ్రోన్ హబ్‌ను ఏర్పాటు చేయడం ద్వారా ఈ రంగంలో భారీగా పెట్టుబడులను ఆకర్షించేందుకు వీలవుతుంది. అయితే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన డ్రోన్ పాలసీ ద్వారా సుమారు వేయి కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకుంది. రానున్న ఐదేళ్లలో దాదాపు 3 వేల కోట్ల రాబడి వస్తుందని అంచనా. అయితే, ఈ డ్రోన్ సిటీలో ఇప్పటికే డ్రోన్ రంగంలో మంచి పేరున్న సంస్థ గరుడ ఏరోస్పేస్ వంద కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. డ్రోన్ల తయారీ, మరమ్మతులకు సంబంధించిన డ్రోన్–యాజ్–ఎ–సర్వీస్ అందించే అనేక దేశీయ, విదేశీ కంపెనీలను ఆకర్షించేందుకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు ప్రకటిస్తోంది. దీంతో అనేక దేశీయ, అంతర్జాతీయ సంస్థలు తమ పెట్టుబడులను ఈ డ్రోన్ సిటీలో పెట్టేందుకు చర్చలు ప్రారంభించాయి.

పెరగనున్న ఉపాధి అవకాశాలు

డ్రోన్ హబ్ ద్వారా భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తోంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగానూ 40 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించవచ్చని అంచనా వేస్తున్నారు. అంతే కాకుండా, ఇక్కడ ఏర్పాటు చేసే నైపుణ్య శిక్షణ కేంద్రం ద్వారా 25 వేల మందికి డ్రోన్ పైలట్‌లుగా శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీంతో పెద్ద ఎత్తున యువతకు ఉపాధి లభిస్తుందని ఈ రంగంలోని నిపుణులు చెబుతున్నారు.

# ప్రతీ పనికి ఓ రేటు... ఆ జిల్లాకే సపరేట్...

## దొరకని దొరలు చాలా శాఖల్లో అనేక మంది..?

**కాకినాడ, అక్టోబరు 18, పెన్ పవర్:** కోనసీమ జిల్లాల పునర్విభజన తరువాత వేగంగా అభివృద్ధి చెందుతోంది కోనసీమ ప్రాంతం.. ఈక్రమంలోనే ఇక్కడ భూముల రేట్లకు ఒక్కసారిగా రెక్కలు వచ్చాయి.. దీంతో ముఖ్యంగా రెవెన్యూ శాఖలో లంచావతారాలు మితిమీరిపోయి అర్జీదారుల నుంచి దండుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది. వీఆర్ఏ స్థాయి నుంచి తహసీల్దార్ స్థాయి వరకు అన్నిచోట్ల లంచాలు లేనిదే ఏ పని అవ్వడం లేదంటున్నారు దరఖాస్తుదారులు. అటు జిల్లా కేంద్రానికి ఆనుకుని ఉన్న గ్రామీణ ప్రాంతాలు ఇప్పుడిప్పుడే అభివృద్ధి అవుతుండగా ఈ గ్రామాల పరిధిలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు కూడా ఇదే తరహా అవినీతి లీలలు సాగిస్తున్నారంటున్నారు. ఇక జిల్లా కేంద్రమైన అమలాపురం టౌన్ ప్లానింగ్, అర్బన్ డెవలప్‌మెంట్, రూరల్ డెవలప్‌మెంట్ ఇలా అనేక శాఖల్లో అవినీతి జోరందుకుందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి బలం చేకూరుస్తూ ఇటీవల కాలంలో ఒక్క అంబేద్కర్ కోనసీమ ప్రాంతంలోనే ఏసీబీ అధికారుల దాడుల్లో అడ్డంగా బుక్కయిపోతున్నవారు కోనసీమ ప్రాంతం వారే ఉండడం విస్మయానికి గురిచేస్తోంది. ఏసీబీ అధికారులు వలకు ఓ పెద్ద అవినీతి చేప చిక్కింది. అమలాపురం తహసీల్దార్ గా పనిచేస్తున్న పి.అశోక్ ప్రసాద్ ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికి పోయాడు.. రాజమండ్రి సమీపంలోని రాజవోలుకు చెందిన గంధం దుర్గా కొండలరావు తండ్రి గంధం సత్యనారాయణ అమలాపురం రూరల్ జనుపల్లిలో 15 సెంట్లు భూమిని గతంలో కొనుగోలు చేశారు. ఈ భూమిని విక్రయించేందుకు కొలతలు అవసరం కాగా దీని నిమిత్తం దుర్గా కొండల రావు దరఖాస్తు చేసుకున్నాడు. అయితే కొలతలు నిర్వహించాలంటే రూ.లక్ష ఇవ్వాలంటూ తహసీల్దార్ డిమాండ్ చేశాడు. చివరకు రూ.50 వేలు ముందస్తుగా ఇవ్వాలని, కొలతలు పూర్తయ్యాక మిగిలిన రూ.50 వేలు ఇవ్వాలని సూచించడంతో లంచం ఇవ్వడం ఇష్టంలేని ఫిర్యాదుదారుడు దుర్గా కొండలరావు రాజమండ్రి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.

దుర్గా కొండలరావు నుంచి ఇదే తహసీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తోన్న వీఆర్ ఏ రాము రూ.50 వేలు తీసుకుని తహసీల్దార్ అశోక్ ప్రసాద్‌కు ఇస్తున్న సమయంలో ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా ఇద్దరూ దొరికి పోయారు. లంచం తీసుకుంటూ పట్టుబడ్డ తహసీల్దార్ అశోక్ ప్రసాద్, కంప్యూటర్ ఆపరేటర్ రాముపై కేసు నమోదు చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఏసీబీ డీఎస్పీ కిషోర్ కుమార్ తెలిపారు. ఈ విషయం స్థానికంగా పెద్ద సంచలనం అయ్యింది.. లంచాలకు రుచి మరిగిన అవినీతి అధికారుల్లో వణుకు మొదలయ్యింది.. ఇటీవల కాలంలోనే తనకున్న పొలాన్ని మ్యుటేషన్ చేసి ఇచ్చేందుకు ఉప్పలగుప్తం మండలం చల్లపల్లికి చెందిన ఓ రైతు నుంచి అదే గ్రామ వీఆర్వోగా పనిచేస్తున్న వీఆర్వో రూ.20 వేలు డిమాండ్ చేశాడు. అంత ఇచ్చుకోలేను. ఎంతో కొంత ఇస్తాను అని చెప్పినా రేపు రా.. మాపు రా.. అంటూ కాలం గడుపుతున్న వీఆర్వోపై విసుగెత్తని సదరు ఫిర్యాదుదారుడు రాజమండ్రి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. సదరు వీఆర్వో తన స్వగ్రామం అయిన సామంతకుర్రు తీసుకువచ్చి లంచం ఇవ్వాలని డిమాండ్ చేయడంతో నేరుగా ఏసీబీ అధికారులు ఫిర్యాదుదారుడ్ని తీసుకుని వెళ్లి లంచం ఇస్తున్న సమయంలో అడ్డంగా బుక్ చేశారు.రెండు నెలల క్రితం ఆలమూరు మండలంలో మహిళా సబ్ రిజిస్టర్ ఒకరు ఇలానే లంచం సొమ్ము తీసుకుంటూ ఏసీబీ అధికారులకు అడ్డంగా బుక్కయ్యాడు. మూడు నెలల క్రితం రావులపాలెం పోలీస్ స్టేషన్‌లో సీఐ, అంతకుముందు ఏడాది క్రితం ఎస్సై ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయారు. రాజోలు నియోజకవర్గం పరిధిలోని సఖినేటిపల్లిలో వీఆర్వో రూ.20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు దొరికిపోయాడు. ముమ్మిడివరం నియోజకవర్గంలోని కాట్రేనికోన మండలంలో ఓ వీఆర్వో లంచం సొమ్ము తీసుకుంటూ ఏసీబీ వలకు చిక్కాడు.. ఇలా మొత్తం మీద అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రాంతంలో వరుసగా లంచావతరాలు దొరికిపోవడం చర్చనీయాంశం అవుతోంది.. లంచం ఇస్తేనే కానీ ఫైల్‌ను పక్కకు కూడా జరపని లంచావతరాలు ప్రభుత్వ శాఖలో తిష్టవేసుకుని ఉన్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.. అందులోనూ అంబేద్కర్ కోనసీమ జిల్లాగా ఏర్పడ్డాక భూముల రేట్లు ఆకాశంలోకి ఎగబాకడంతోపాటు మౌలిక సదుపాయాల కల్పన విషయంలోనూ అభివృద్ధి పథంగా ముందుకు వెళ్తున్న పరిస్థితి కనిపిస్తోందని, ఈక్రమంలోనే అవినీతివైపు ప్రభుత్వ ఉద్యోగులు అర్రులు చాస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా జిల్లా కేంద్రమైన అమలాపురం పట్టణానికి ఆనుకుని ఉన్న గ్రామాల్లో అయితే కొంతమంది రెవెన్యూ శాఖలోని అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పట్టణంలోని టౌన్ ప్లానింగ్ శాఖ అధికారులు, కొంతమంది సబ్ రిజిస్ట్రార్ ఇలా భూ సంబందిత వ్యవహారాలు చూసే శాఖల్లోని అధికారులు చాలా మంది లంచాల సొమ్ముకు అలవాటు పడి ప్రతీ పనిలోనూ బల్లకింద చేయిచాపే పరిస్థితి కనిపిస్తోందంటున్నారు.

## ఆఫ్ఘాన్ క్రికెటర్ల మృతి.. రషీద్ ఖాన్ PSL ను బాయ్‌కాట్ చేస్తున్నాడా..?



**హైదరాబాద్ పెన్ పవర్:** ముగ్గురు ఆఫ్ఘాన్ క్రికెటర్ల మృతి పాకిస్తాన్–ఆఫ్ఘనిస్తాన్ దేశాల మధ్య మరింత ఉద్రిక్తతలకు దారితీసింది. ఇరు దేశాల సైన్యాలు ఒకవైపు పోరాడుతుంటే.. ఇప్పుడు క్రికెట్ పైన కూడా యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. ఇప్పటికే పాకిస్తాన్ తో నవంబర్ లో ఉన్న ట్రై సీరీస్ ను రద్దు చేసుకుంటున్నట్లు ఆఫ్ఘాన్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. తమ దేశ ఆటగాళ్ల మృతిపై ఆఫ్ఘాన్ క్రికెటర్లు సీరియస్ గా ఉన్నారు. అయితే కెప్టెన్న రషీద్ ఖాన్ ఈ అంశంపై తీవ్రంగా స్పందించాడు. పాకిస్తాన్ సూపర్ లీగ్ ను బాయ్ కాట్ చేయనున్నట్లు వస్తున్న వార్తలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. నిజంగా రషీద్ ఖాన్ పీఎస్ఎల్ ను బాయ్ కాట్ చేస్తున్నాడా..? ఈ ఆఫ్ఘాన్ కెప్టెన్ ఇచ్చిన సంకేతం ఏంటో తెలుసుకుందాం. ఇండియాలో ఐపీఎల్ ఎలాగో పాకిస్తాన్ లో పాకిస్తాన్ సూపర్ లీగ్ ) ఉంటుంది. ఈ లీగ్ లో ఇండియా ఆడకపోయినా కొన్ని దేశాల ప్లేయర్లు ఆడుతుంటారు. అయితే ఈ సారి పీఎస్ఎల్ ను బాయ్ కాట్ చేయనున్నట్లు సంకేతాలిచ్చాడు రషీద్ ఖాన్. తన ఎక్స్ (ట్విట్టర్) ప్లాట్ ఫామ్ బయో నుంచిPSL ఫ్రాంఛైజీ పేరు తొలగించడం హాట్ టాపిక్ గా మారింది. లాహోర్ ఖలందర్స్ ఫ్రాంఛైజీలో సభ్యుడిగా ఉన్న రషీద్ ఖాన్.. దాన్ని తన బయో నుంచి తొలగించిన న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. పాకిస్తాన్ ఏరియల్ స్ట్రైక్ లో ముగ్గురు లోకల్ క్రికెటర్లతో పాటు ఐదు మంది పౌరులు చనిపోయిన విషయం తెలిసిందే. బోర్డర్ లో పక్టిక ప్రావిన్స్

సమీపంలో జరిగిన ఈ దాడిలో కబీర్, సిగ్బతుల్లా, హరూన్ అనే క్రికెటర్లు షరానా లో ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడి వస్తుండగా దాడి జరిగింది. పాక్ దాడిపై పిరికిపంద చర్యగా ఆగ్రహించిన రషీద్ ఖాన్.. లేటెస్టుగా లాహోర్ ఖాలండర్స్ ను బయో నుంచి డిలీట్ చేయడం.. పీఎస్ఎల్ ను బాయ్ కాట్ చేస్తున్నాడనే రూమర్స్ కు కారణమయ్యింది. ఇప్పటికే ట్రై సీరీస్ ను రద్దు చేస్తున్నట్లు ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. అయితే సీరీస్ యదావిధిగా కొనసాగుతుందని పాక్ క్రికెట్ బోర్డు అనౌన్స్ చేసింది. నవంబర్ లో ఈ సీరీస్ జరుగుతుందో లేదో చూడాలి.

### గిల్?ను చూస్తే భయమేస్తోంది.. టీ20 కెప్టెన్సీ లాగేసుకుంటాడేమో..!

# సూర్య కుమార్ యాదవ్ కామెంట్స్ వైరల్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇప్పుడంతా శుభ్?మన్ గిల్ ఎరా నడుస్తోంది. వన్డే, టెస్టు కెప్టెన్సీ బాధ్యాతలు చేపట్టాక ఇండియాకు ఒక ధోనీ, ఒక రోహిత్ తరహాలో.. మరో లాంగ్ స్టాండింగ్ కెప్టెన్ దొరికాడని ఇప్పటికే క్రికెట్ కమ్యూనిటీలో చర్చ జరుగుతోంది. రోహిత్ శర్మను కెప్టెన్సీ నుంచి తొలగించి గిల్ గుకు బాధ్యతలు అప్పగించడం వెనుక.. టీమిండియా సారథ్యం బాధ్యతలు పూర్తిగా గిల్ చేతికి వెళ్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంలో సాటి క్రికెటర్లు గిల్ ను చూసి అభద్రతాభావానికి గురవుతున్నారేమో అనుకునేలా సూర్యకుమార్ యాదవ్ చేసిన కామెంట్స్ చర్చకు దారితీశాయి.

అవును.. సూర్య కుమార్ సరదాగా అన్నాడో లేక మనసులో మాట బయటపెట్టాడో కానీ.. ఈ టీ20 కెప్టెన్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇప్పటికే వన్డే, టెస్టు కెప్టెన్సీ పగ్గాలు గిల్ చేతికి వెళ్లాయి. టీ20 కెప్టెన్సీ కూడా నా నుంచి లాగేసుకుంటాడేమో అనే భయం నాలో మొదలైంది.. అంటూ సూర్య అనటం షాకింగ్ కు గురిచేసింది. నేను అబద్ధం చెప్పడం లేదు. ప్రతి ఒక్కరిలో భయం ఉంటుంది. నాలో కూడా ఆ ఫియర్ ఉన్న మాట నిజం. అయితే ఆ ఫియర్ నన్ను మరింత మోటివేట్ చేసేలా ఉంది కానీ.. ఈర్ష్య పడే ఫియర్ కాదని అన్నాడు. గిల్ రెండు ఫార్మాట్లకు కెప్టెన్ కావడం సంతోషంగా ఉంది. మా ఇద్దరి మధ్య ఫీల్డ్ లో మంచి సాంగత్యం ఉంటుంది. గిల్ ఎదుగుదల నన్ను మోటివేట్ చేస్తుంది.. అంటూ చెప్పుకొచ్చాడు సూర్య. ఇలాంటి పరిస్థితులకు కామన్.. నేను ఫస్ట్ మ్యాచ్ ఏం ఆడట్లేదు. ఒకవేళ అలాంటి పరిస్థితి వస్తే.. మరింత హార్డ్ వర్క్ చేయడానికి ప్రయత్నిస్తా. జట్టు కోసం కష్టపడటం.. అందుకోసం సిన్సియర్ గా పనిచేసుకుంటూ వెళ్లడమే నా పని.. అంటూ తన మనసులోని మాట బయటపెట్టాడు.

## నేటి నుంచి టీమిండియా-ఆసీస్ వన్డే సిరీస్... ట్రోఫీతో కెప్టెన్ల పోజులు



**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య వన్డే సిరీస్‌కు రంగం సిద్ధమైంది. మూడు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో భాగంగా

**భారత్, ఆస్ట్రేలియా మధ్య మూడు వన్డేల సిరీస్**

**పెర్త్ వేదికగా జరగనున్న తొలి మ్యాచ్**

**ఇరు జట్లకు కొత్త కెప్టెన్లు**

తొలి వన్డే రేపు (అక్టోబర్ 19, ఆదివారం) పెర్త్ వేదికగా జరగనుంది. ఈ సిరీస్ కోసం ఇరు జట్లను కొత్త కెప్టెన్లు నడిపిస్తుండటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. టీమిండియాకు యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్ సారథ్యం వహిస్తుండగా, ఆస్ట్రేలియా జట్టుకు మిచెల్ మార్ష్ నాయకత్వం వహిస్తున్నారు.తొలి వన్డేకు ముందు ఇరు జట్ల కెప్టెన్లు శుభ్‌మన్ గిల్, మిచెల్ మార్ష్ శనివారం నాడు సిరీస్ ట్రోఫీతో ఫొటోలకు ఫోజులిచ్చారు. ఈ సిరీస్‌లోని మ్యాచ్‌లన్నీ భారత కాలమానం ప్రకారం ఉదయం 9 గంటలకు ప్రారంభం కానున్నాయి.

**సిరీస్ పూర్తి షెడ్యూల్**

తొలి వన్డే: అక్టోబర్ 19, ఆదివారం – పెర్త్ స్టేడియం, పెర్త్

రెండో వన్డే: అక్టోబర్ 23, గురువారం – అడిలైడ్ ఓవల్, అడిలైడ్

మూడో వన్డే: అక్టోబర్ 25, శనివారం – సిడ్నీ క్రికెట్ గ్రౌండ్, సిడ్నీ

# నీలి చీరలో మృణాల్ అందాల మాయ

‘సీతారామం’ చిత్రంతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో ‘సీత’గా సుస్థిర స్థానం సంపాదించుకుంది మృణాల్ ఠాగూర్. తొలి సినిమాతోనే అద్భుతమైన నటన, సంప్రదాయమైన అందంతో అందరినీ ఆకట్టుకుని, టాలీవుడ్?లో గోల్డెన్ లెగ్?గా మారిపోయింది. అప్పటి నుంచి తెలుగులో వరుస అవకాశాలు అందుకుంటూ కెరీర్?లో దూసుకుపోతోంది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్?గా ఉండే ఈ బ్యూటీ, తాజాగా దీపావళి గ్లోతో మెరిసిపోతున్న ఫొటోలను షేర్ చేసింది.రాయల్ బ్లూ కలర్ శారీలో, దానికి మ్యాచింగ్?గా డిజైనర్ బ్లౌజ్ ధరించి ఎంతో హుందాగా, అందంగా కనిపిస్తోంది. “దివాలీ గ్లామ్ మోడ్ యాక్టివేటెడ్” అనే క్యాప్షన్?తో పండగ శోభను ముందే తీసుకొచ్చింది. ఆమె లుక్?కి, స్టైల్?కి ఫ్యాన్స్ ముగ్ధులవుతున్నారు.మృణాల్ ఠాగూర్ కెరీర్ హిందీలో మొదట టెలివిజన్ సీరియల్స్?తో ప్రారంభమైంది.‘కుంకుమ్ భాగ్య’



వంటి పాపులర్ సీరియల్స్?తో హిందీ ప్రేక్షకులకు దగ్గరైంది. ఆ తర్వాత మరాఠీ, హిందీ సినిమాల్లో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. అయితే, ‘సీతారామం’ ఆమె కెరీర్?ను మరో స్థాయికి తీసుకెళ్లింది. ఆ తర్వాత వచ్చిన ‘హాయ్ నాన్న’తో మరో క్లాసిక్ హిట్?ను తన ఖాతాలో వేసుకుంది.ప్రస్తుతం మృణాల్ చేతినిండా సినిమాలతో బిజీగా ఉంది. హిందీలో ‘పూజా మేరీ జాన్’, ‘సన్ ఆఫ్ సర్దార్ 2’ వంటి చిత్రాలతో పాటు, టాలీవుడ్?లోనూ క్రేజీ ప్రాజెక్టులలో నటిస్తోంది. విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ నటిగా తనను తాను నిరూపించుకోవడానికి ప్రయత్నిస్తోంది. ఒకవైపు గ్లామరస్ పాత్రలతో, మరోవైపు నటనకు ప్రాధాన్యమున్న పాత్రలతో మృణాల్ ఠాగూర్ తనకంటూ ఓ ప్రత్యేకమైన ఇమేజ్?ను క్రియేట్ చేసుకుంటోంది. ఆమె అందం, అభినయం, సినిమా సెలక్షన్ చూస్తుంటే ఇండస్ట్రీలో లాంగ్? ఇన్నింగ్స్ ఆడటం ఖాయమనిపిస్తోంది.

**త్రిధా చౌదరి ఫ్యాషన్‌ని చాలా శ్రమ లేకుండా చేస్తుంది**





Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com